# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 171 | గురువారం 19-06-2025 | పేజీలు : 12 | వెల-3


## ఉపరాష్ట్రపతితో నారా లోకేశ్



రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లిన లోకేశ్
జగదీప్ ధన్కర్ తో పలు అంశాలపై చర్చించిన లోకేశ్
లోకేశ్ వెంట రామ్మోహన్ నాయుడు, పలువురు ఎంపీలు

## జగన్ పర్యటన... మరో వ్యక్తి మృతి



పల్నాడు జిల్లాలో జగన్ పర్యటనలో ఇద్దరి మృతిఏటుకూరు వద్ద కాన్వాయ్ ఢీకొని వృద్ధుడు సింగయ్య మరణం సత్తెనపల్లిలో తోపులాటలో ఊపిరాడక జయవర్ధన్ రెడ్డి మృతి

## ఫాస్టాగ్ వార్షిక పాస్..




# చట్టంతో చెలగాటం



## ఫోన్ ట్యాపింగ్‌తో జగన్ అరాచకం

- రాజకీయ ప్రత్యర్థుల ఫోన్లపై గురి
- జడ్జిల మాటలూ విన్నారని ఆరోపణలు
- సుప్రీంకోర్టుకు ఓ కీలక న్యాయమూర్తి లేఖ
- అనుకూల తీర్పులివ్వలేదనే అక్కసుతోనేనా..
- బాధితుల్లో సొంత పార్టీ నేతలు, అధికారులు
- చట్టబద్ధమైన అనుమతులు అవసరం లేకుండా
- అత్యాధునిక ట్యాపింగ్ సాంకేతికత వినియోగం
- సొంత వ్యవస్థలా టెలీగ్రాఫ్ చట్టం వాడకం
- చట్టం ఉల్లంఘనలకు కనీసం మూడేళ్ల శిక్ష




# నరుకుతాం.. చంపుతాం !

అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్, ఆ పార్టీ నేతలది అరాచక బాటే.. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుస్తుందంటూ ఏడాది క్రితం బెట్టింగ్‌లు కట్టి డబ్బులు పోగొట్టుకుని ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి విగ్రహ ఆవిష్కరణకు బుధవారం పల్నాడు జిల్లా తెనాలిలోని రెంటపాళ్లకు వెళ్లినా.. వికృత రూప ప్రదర్శనే.. ప్రస్తుతం విపక్ష హోదా కూడా లేని పరిస్థితుల్లోనూ 'మళ్లీ అధికారంలోకి వచ్చాక... చంపేస్తాం, నరికేస్తాం' అని బహిరంగంగా హెచ్చరిస్తున్నారు. "ఎవడైనా రానీ.. తొక్కి పడేస్తాం! 2029లో వైఎస్సార్‌సీపీ రాగానే.. గంగమ్మతల్లి జాతరలో వేట తలలు నరికినట్టు.. రప్పా రప్పా నరుకుతాం నా కొడకల్లారా! వైఎస్ రాజారెడ్డి రాజ్యాంగం.. పల్నాడు నుంచి మొదలు, అన్న వస్తాడు.. అంతు చూస్తాడు!' అంటూ తెనాలి, పొదిలి, సత్తెనపల్లిల్లో జగన్ పర్యటనల్లో

- వైసీపీ కార్యకర్తల 'నరుకుడు' భాష్!.. జగన్ పర్యటనల్లో ఫ్లెక్సీలతో బెదిరింపులు
- పొదిలిలో తొక్కి పడేస్తామని హుంకరింపు
- సత్తెనపల్లిలో 'రప్పా రప్పా' డైలాగులు
- రాజారెడ్డి రాజ్యాంగం తెస్తామని ప్రకటనలు
- ముదురుతున్న వైసీపీ క్షుద్ర రాజకీయం
- రౌడీలకు పరామర్శల పేరిట అరాచకం
- బెట్టింగ్‌లు పెట్టి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తికి విగ్రహం
- రెంటపాళ్ల పర్యటనలో ఇద్దరు మృతి



# అన్నదాతల్లో ఆనందం

- రైతు భరోసాపై మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్
- రైతుల ఖాతాల్లో నగదు జమచేసిన సర్కారు
- జిల్లాలో లక్షా 72 వేల మంది రైతులకు లబ్ధి
- మూడెకరాలున్న వారికి పెట్టుబడి సాయం

రైతులకు పంట పెట్టుబడి సాయం అందజేస్తామన్న తెలంగాణ ప్రభుత్వం ఎట్టకేలకు తన హామీని నిలబెట్టుకుంది. వానాకాలం సాగు సమయానికి అనుకున్న ప్రకారం రైతు భరోసా నగదును రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. మూడెకరాల వరకు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా కల్పిస్తుండగా, ఆ మేరకు అవసరమైన నిధులను విడదల చేసింది. మిగిలిన రైతులందరికీ రాబోయే తొమ్మిది రోజుల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రకటించారు. ఈ సంవత్సరం వర్షాకాలం ముందస్తుగా ప్రారంభం కావడంతో రైతులు ఇప్పటికే వానాకాలం సాగు పనులు ప్రారంభించారు. దుక్కులు దున్ని పత్తి విత్తనాలు కొనుగోలు చేయడంతోపాటు వరినాట్లు కూడా వేస్తున్నారు. సకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం అందజేస్తుండటంతో ట్రాక్టర్ల కిరాయిలు, విత్తనాలు, ఎరువుల కొనుగోళ్లు, కూలీల ఖర్చుకు ఉపయోగపడతాయనే భావనలో రైతులు ఉన్నారు.

# మన్యంలో మళ్లీ తుపాకీల మోత!


వివరాలు 2లో




- వేటాడుతున్న బలగాలు
- కూంబింగ్‌తో జల్లెడ
- కొద్దిరోజుల్లోనే రెండు ఎన్‌కౌంటర్లు
- గత నెల వై.రామవరంలో..
- ఇప్పుడు కింటుకూరు
- మన్యం గిరిజనుల్లో అలజడి

కొన్నేళ్లుగా మావోయిస్టు రహిత ప్రాంతంగా ఉన్న రంపచోడవరం మన్యం తుపాకీల మోతతో మళ్లీ దద్దరిల్లుతోంది. పాపికొండల అభ యారణ్యంలోని మారేడుమిల్లి-దేవీపట్నం మం డలాల సరిహద్దుగా ఉన్న రంపచోడవరం మండలం కింటుకూరు అటవీ ప్రాంత కొండ లపై బుధవారం జరిగిన ఎనకౌంటర్‌తో మ న్యం ఉలిక్కిపడింది. వరుస ఘటనలు, మావో యిస్టు నేతల కదలికల నేపథ్యంలో రంప మన్యాన్ని మళ్లీ మావోయిస్టుల ప్రభావిత ప్రాంతంగా ప్రభుత్వాలు భావిస్తున్నాయి.

# మన్యంలో మళ్లీ తుపాకీల మోత!

మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తెలుగు రాష్ట్రాలు, సరిహద్దు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో సాగిస్తున్న వేట ప్రభావంతో కీలక మావోయిస్టు నేతలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లే క్రమంలో ప్రత్యేక పోలీసు బలగాలకు చిక్కి హతమవుతున్నారు. సుమారు ఒక దశాబ్దకాలం గా రంపచోడవరం మన్యంలో మావోయిస్టుల ఎన్ కౌంటర్లకు సంబంధించి చెప్పుకోదగ్గ ఘటనలు లేవు. మావోయిస్టులు సైతం రంపచోడవరం మ న్యంలో కదలికలు లేనట్టుగానే వ్యవహరించారు. రంప మన్యంలో మావోయిస్టుల ప్రభావం పూర్తి గా లేదని కూడా భావించారు.

రంప మన్యానికి సరిహద్దులో ఉన్న ఛత్తీస్‌ఘడ్, ఒడిశా ప్రాంతాల్లో అనేక ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ వాటి ప్రభావం ఇంతవరకూ రంప మన్యంపై పడిన సందరాలు లేవు. ఇంచుమించుగా పాపికొండల అభయారణ్య ప్రాంతంలో మావోయిస్టుల ఉనికే లేదని భావిస్తున్న తరుణంలో ఎన్‌కౌంటర్ జరగడం మన్యంవాసులను ఆందోళనకు గురిచేసింది. సరిహద్దు రాష్ట్రాల్లో మావోయిస్టు ఏరివేత ఆపరేషన్ నేపథ్యంలో ముఖ్యమైన కీలక మావోయిస్టు నేతలను ఇక్కడికి తరలించి కాపాడుకునే క్రమంలో వారి కదలికలు తెలుస్తున్నాయని, తద్వారా వారి కదలికలపై అందుతున్న నిఘా సమాచారం పోలీసులకు చేరి ఈ ప్రాంతంలో కూంబింగ్ ము మ్మరం చేశారని కొద్దిరోజులుగా వినిపిస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో మారేడుమిల్లి మండలం గు డిసె పర్యాటక ప్రాంతంలో మావోయిస్టులు పెద్ద ఎత్తున సంచరించిన ఆధారాలు సేకరించిన పోలీ సులు సదరు సంచారంపై కేసు నమోదు చేసి వారికి ఆశ్రయం ఇచ్చిన వారిని సైతం జైలుకు పంపారు. అనంతరం పలు ప్రాంతాల్లో మావో యిస్టుల కదలికలను గుర్తించిన పోలీసులు వారి కోసం గాలింపును ముమ్మరం చేస్తూనే వారి కద లికలపై నిఘాను పెంచి ఖచ్చితమైన సమాచా రాన్ని తెలుసుకుని అక్కడికి చేరుకుంటున్నారు. ఈ క్రమంలోనే మే 8వ తేదీన వై.రామవరం మండలం శేషరాయి ప్రాంతంలో మావోయిస్టుల కదలికలను గుర్తించిన గ్రేహౌండ్స్ బలగాలు జరిపిన కూంబింగ్‌లో మావోయిస్టులు సాగించిన ఎదురు కాల్పులకు ప్రతిగా జరిపిన కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు హతమైన విషయం తెలిసిందే. వారిలో కీలక నేతలు కాకూరి పండన్న అలియాస్ జగన్, రమేష్ ఉండడంతో మావోయిస్టు పార్టీకి గట్టి దెబ్బే తగిలింది. ఈ ఘటనలో మరికొందరు మావోయిస్టు నేతలకూ గాయాలై ఉండవచ్చని భా వించారు. శేషరాయి ఘటన జరిగి నెల రోజు లకే రంపచోడవరం మండలం పాపికొండల అభయారణ్యం పరిధిలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో బుధవారం నాడు మావోయిస్టుల కదలికలను గుర్తించి ముగ్గురు మావోయిస్టులను గ్రేహౌండ్స్ బలగాలు మట్టుపెట్టాయి. ఈ ప్రాంతానికి మావోయిస్టులు చేరుకున్నారన్న పక్కా సమాచారంతోనే గ్రేహౌండ్స్ బలగాలు అడవిని మంగళవారం సాయంత్రం నుంచే చుట్టుముట్టాయి. మన్యంలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్ల ద్వారా మావోయిస్టు పార్టీలోని కీలక నేతలు బలికావడం మావోయిస్టులకు పెద్ద దెబ్బగానే పోలీసులు అభివరి?స్తున్నారు.

**ఎలా వచ్చారు? ఎలా చిక్కారు?**

**– శేషరాయిలోనూ, ఛత్తీస్‌గడ్‌లోనూ తప్పించుకున్న వారేనా?**

**– ఆధునిక టెక్నాలజీ, డ్రోన నిఘాలతో మావోయిస్టు కదలికలపై పోలీసులదే పైచేయి** రంప మన్యంలో మునుపెన్నడూ మావో యిస్టు కదలికలు లేని ప్రాంతంలో బుధవారం జరిగిన ఎనకౌంటర్లో మ ృతి చెందిన ఇద్దరు మావోయిస్టులు కీలక నేతలు, మరో రాష్ట్ర కమి టీ సభ్యురాలు ఇక్కడకు ఎలా వచ్చారు, గ్రేహౌండ్స్ ఆపరేషన్సకు ఎలా చిక్కారన్న ప్రశ్నలు పోలీసు అధికారుల సమాధానం కోసం ఎదురుచూస్తున్నాయి. గతంలో సైతం వై.రామ వరం, మారేడుమిల్లి, అడ్డతీగల, రాజఒమ్మంగి మండలాల్లో మావోయిస్టుల కదలికలు ఎక్కు వగా ఉండేవి. అయితే ఛత్తీస్‌గఢ్, ఒడిశా ప్రాం తాల్లో ఎదురవుతున్న ప్రతికూల పరిస్థితులు మావోయిస్టు కీలక నేతలను సురక్షితంగా రక్షించుకునే సురక్షిత ప్రాంతాలు మావోయిస్టులకు అవసరమయ్యాయి. అటు పోలీసులు సైతం ఆధునిక సాంకేతికపరిజ్ఞానం, సెల్‌ఫోన్ల తరంగా లను అనుసంధానించుకుంటూ మావో యిస్టుల కదలికలను గుర్తించడంలో డ్రోన్ల సాయాన్ని వాడుకుంటున్నారు. ఈక్రమంలో ఎదురుదెబ్బ లు తింటూ తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితుల్లో సురక్షితప్రాంతాల కోసం అన్వేషిస్తూ గతంలో ఎప్పుడూ కదలికలు లేని ప్రాం తాలను సైతం ఎంచుకుని కీలకనేతలను అక్కడకు పంపుతు న్నారన్న సమాచారాన్ని పోలీసులు తెలుసుకుం టున్నారు. బుధవారం నాటి ఎనకౌంటర్లో మ ృతి చెందినవారు..మేలో వై.రామవరం మండలంలో జరిగిన ఎనకౌంట ర్లోనూ, ఛత్తీస్‌గఢ్‌లో నంబళ్ల కేశవరావు ఎనకౌం టర్లోనూ తప్పించుకున్నవారే అయి ఉండవచ్చు నన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అయితే పలుసురక్షిత ప్రాంతాలకు తరలించబడిన వారి సమాచారం ఆధారాలతో సహా బయటపడి ఇలా పోలీసు తూటాలకు చిక్కుకుంటున్నారా వంటి అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రతి ఎనకౌం టర్ అనంతరం ఉత్పన్నమయ్యే ఇలాంటి ప్రశ్నలన్నిటికీ పోలీసువర్గాలే స్పష్టమైన వివరణ ఇస్తూ ఉంటారు. కానీ బుధవారం రాత్రి వరకూ పోలీసులు ఎటువంటి అధికారిక ప్రకటననూ ఇక్కడి మీడియాకు విడుదల చేయలేదు. మావోయిస్టుల మ ృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి సురక్షితంగా తరలించడం మినహా ఎటువంటి సమాచారాన్ని మీడియాకు ఇవ్వలేని పరిస్థితి బుధవారం రాత్రివరకూ సాగింది. రంపచోడవ రం డీఎస్పీ సైతం విశాఖలో ప్రధాని పర్యటన బందోబస్తు బాధ్యతల్లో ఉండగా,ఈ ఎనకౌంటర్ అనంతరం జిల్లా ఎస్పీ చొరవతో రంపచోడవరం చేరుకోవడానికి రాత్రి పొద్దుపోయింది. దీంతో ఎటువంటి అధికారిక సమాచారాన్ని ఇక్కడి దిగువస్థాయి అధికారులు వెల్లడించలేదు. జిల్లా ఎస్పీ అమితబర్దన గురువారం స్వయంగా వెల్లడించనున్నారని మాత్రం ఇక్కడి పోలీసు అధికారులు మీడియాకు వెల్లడించారు.

## చట్టంతో చెలగాటం

ఫోన్ ట్యాపింగ్... మాజీ సీఎం జగన్ హయాంలో జరిగిన ఎన్నో అరాచకాలకు ఇదే కీలకం. అప్పట్లో రాజకీయ ప్రత్యర్థుల నుంచి న్యాయమూర్తుల వరకూ ఎవరినీ వదల్లేదు. చివరకు సొంత పార్టీ నేతలు, మంత్రులు, అధికారులు, జర్నలిస్టుల ఫోన్ సంభాషణలపై కూడా దొంగచాటుగా ఓ చెవి వేశారు. చట్ట విరుద్ధం అని తెలిసి కూడా లెక్కలేనితనంతో వ్యవహరించారు. అతి క్రూరమైన బ్రిటిష్ చట్టాల అమలుతో సహా ఐదేళ్ల పాలనలో జగన్ తీసుకున్న ఎన్నో అడ్డగోలు నిర?యాలను కోర్టులు అడ్డుకున్నాయి. న్యాయమూర్తులు తమకు అనుకూలమైన తీర్పులు ఎందుకివ్వడం లేదు? తనకు వ్యతిరేకంగా వారిని ఎవరైనా ప్రేరేపిస్తున్నారా? వారి అంతరంగం ఏమిటో తెలుసుకోవాలని జగన్ తహతహలాడారు. ఈ క్రమంలోనే అప్పట్లో ఓ కీలక న్యాయమూర్తి అంతర్గత సంభాషణల్లో చేసిన వ్యాఖ్యలు బయటకొచ్చాయన్న ప్రచారం న్యాయవాదవర్గాల్లో జరిగింది. ఇద్దరు, ముగ్గురు జడ్జిల సమక్షంలోనో, తోటి కొలీగ్స్‌తో ఫోన్‌లోనో మాట్లాడిన విషయాలు బయటకు ఎలా వచ్చాయన్న చర్చ సాగింది. తమ ఫోన్ సంభాషణలను చాటుగా వింటున్నారని పక్కా ఆధారాలతో నిర్ధారించుకొన్న న్యాయమూర్తి దీనిపై సుప్రీంకోర్టుకు లేఖ రాశారు. చివరకు ఆయన లేఖ రాసిన విషయం కూడా బయటకొచ్చింది. ఆయన ఫోన్‌ను స్క్రీనింగ్ చేయడం ద్వారానే ఇదంతా సాధ్యమైందని వెల్లడైంది. ఫోన్ సంభాషణలపై నిఘా ద్వారానే జగన్‌కు అవన్నీ తెలిశాయని, వ్యక్తిగతగోప్యతకు, ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని హైకోర్టు న్యాయమూర్తి ఒకరు సుప్రీంకోర్టుకు మరో లేఖ రాశారు. ఏకంగా జడ్జీల ఫోన్ కాల్స్‌కే రక్షణ లేకుండా పోయిందనే ఆందోళన వ్యక్తమైంది. మరోవైపు జగన్ ప్రభుత్వంలో ఐఏఎస్, ఐపీఎసలు, ఇతర అధికారుల ఫోన్లను సైతం ట్యాపింగ్ చేశారన్న ఆరోపణలు వచ్చాయు. దీంతో ఫోన్‌లో మాట్లాడటం సంగతి అటుంచి వాట్సాప్ చాటింగ్, కాల్స్ చేసే సాహసం కూడా చేయకుండా మౌనంగా ఉండిపోయినవారు అనేకమంది ఉన్నారు. నాడు ప్రతిపక్ష టీడీపీతో పాటు జనసేన, మీడియా ప్రతినిధులపైనా నిఘా పెట్టారు. వారి ఫోన్‌లను నిరంతరం పరిశీలనలో ఉంచారని ఆరోపణలున్నాయి.

**చట్టంతో సంబంధం లేకుండా..** ఫోన్ స్క్రీనింగ్, ట్యాపింగ్ చేయడానికి జగన్ ప్రభుత్వం ఎలాంటి మార్గదర్శకాలు పాటించింది? ఏ చట్టాలను అనుసరించిందంటే సమాధానం లేదు. ఇవన్నీ చట్టపరిధిలో సాధ్యమయ్యేవి కాదు. అందుకే చట్టంతో సంబంధం లేకుండానే కీలక వ్యవస్థలను గుప్పిటపట్టి వాటిని దుర్వినియోగం చేశారన్న ఆరోపణలున్నాయి. వాస్తవానికి టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 5(2), సెక్షన్ 7(2)(బి) ప్రకారం వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేయాలంటే వారు దేశ అంతర్గత భద్రత, శాంతిభద్రతలకు ముప్పు కలిగించేవారు అయిఉండాలి. వారిని ఓ కంట కనిపెట్టాలని కోర్టు లు ఆదేశించాలి. కానీ జగన్‌కు ఇవేవీ అవసరంలేదు. అందుకే మూడో కంటికి తెలియని టెక్నాలజీని వాడారని నాటి సీనియర్ అధికారులు చెబుతున్నారు.

**పెగాసస్‌తో ఫోన్లపై దాడి** గత ప్రభుత్వంలో ఎక్కువగా జీరో క్లిక్ స్పైవేర్‌ను వాడారన్న ఆరోపణలున్నాయి. అందులో ఇజ్రాయెల్‌కు చెందిన సాంకేతికత పెగాసస్ ఒకటి. ఫోన్‌కు స్పైవేర్‌ను పంపి, పూర్తిగా నియంత్రణలోకి తెచ్చుకోవడం దీని ప్రత్యేకత. ఒక్కసారి ఈ దాడి మొదలయ్యాక సదరు ఫోన్‌లో ఉన్న ఫొటోలు, కాంటాక్ట్‌లు, కాల్‌డేటా, వీడియో, ఆడియో కాల్స్, తదితర కీలక సమాచారం హ్యాక్ చేసినవారి చేతికి వెళుతుంది. ఎవరెవరు వాట్సాప్ కాల్ చేసుకుంటున్నారో, చాటింగ్‌లో ఏమేం మాట్లాడుతున్నారో సులువుగా తెలుసుకోగలిగారు. ప్రిడేటర్ (ఇంటెలెక్సా అలయన్స్), రెయిన్ (క్వాడ్రీమ్) వంటి సాఫ్ట్‌వేర్లతో ఐఫోన్, ఆండ్రాయిడ్ ఫోన్లలోకి చొరబడి నిఘా పెట్టారన్న ఆరోపణలున్నాయి. ఈ స్పైవేర్ దాడి అనేది ఇంకా చట్ట పరిధిలోకి రాలేదు. అందుకే నాటి ప్రభుత్వం పౌరులపై ఈ తరహా నిఘా, నియంత్రణ చేయడానికి ఏ చట్టాల నుంచి అనుమతి తీసుకోలేదు.

**గుప్పిట్లో నెట్‌వర్కింగ్ వ్యవస్థ** ఫోన్ ట్యాపింగ్, స్క్రీనింగ్‌లో రెండో రకం ఫోన్ నెట్‌వర్కింగ్ వ్యవస్థను వాడుకోవడం. టెలికామ్ ఆపరేటర్లను బెదిరించి, అదిరించి ఈ పని చేయించుకోవాలి. అయితే, 2019లో ఇజ్రాయెల్ ఓ కొత్త టెక్నాలజీ తీసుకొచ్చింది. టెలికామ్ ఆపరేటర్‌తో సంబంధం లేకుండా నెట్‌వర్క్‌ను గుప్పిట్లోకి తీసుకొని కావాల్సిన ఫోన్‌ను ట్యాపింగ్ చేయడం. ఇందుకోసం ఐఎంఎస్‌ఐ క్యాచర్స్, స్టింగ్‌రేస్ వంటి సాంకేతికతలను వాడారన్న విమర్శలున్నాయి. ఐఎంఎసఐ క్యాచర్ ఓ పెద్ద సూట్‌కేసులో ఇమిడిపోయేంత ఉంటుంది. ఎవరి ఫోన్‌ను ట్యాప్ చేయాలంటే వారున్న ప్రాంతానికి ఆ పరికరం ఉన్న సూట్‌కేసును తీసుకెళ్లి, సెల్‌టవర్ సిగ్నల్‌ను జామ్‌చేసి తమ పరిధిలోకి తీసుకుంటే చాలు. ఎవరెవరు, ఏం మాట్లాడుకుంటున్నారో వినడంతో పాటు రికార్డింగ్ చేసే అవకాశం ఉంది. ఈ టెక్నాలజీ వినియోగంపై చట్టబద్ధ నియంత్రణ లేకపోవడంతో ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థలు దీన్ని యథేఛగా ఉపయోగిస్తున్నాయి. జగన్ హయాంలో పెగాసస్ తర్వాత అత్యధికంగా ఐఎంఎస్‌ఐ క్యాచర్స్‌ను వాడారన్న ఆరోపణలున్నాయి. ఇప్పుడు కొత్తగా దేశీయంగా క్లియర్ ట్రెయిల్ సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ఏఐ ఆధారంగా సెల్‌టవర్ నెట్‌వర్క్‌ను జామ్ చేయడంతో పాటు వ్యక్తుల సంభాషణను మూడోకంటికి తెలియకుండా వినొచ్చు, రికార్డు చేయవచ్చు. ఇవేవీ ఇప్పుడున్న టెలిగ్రాఫ్, ఐటీ చట్టాల పరిధిలో లేవు. కాబట్టి, వీటిని ఉపయోగించి నాడు ప్రతిపక్షం, మీడియా, పౌరహక్కులు, సామాజిక కార్యకర్తల ఫోన్‌లను గుట్టుగా పరిశీలించారని, అనేక మందిపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురిచేశారని జగన్ ప్రభుత్వంపై ఆరోపణలున్నాయి. టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 5(2), సెక్షన్ 7(2)(బి)ని ఉల్లంఘించినా, అధికార దుర్వినియోగానికి పాల్పడి ప్రజల వ్యక్తిగత గోప్యత హక్కుపై దాడిచేసినా కనీసం మూడేళ్ల జైలు వంటి కఠిన శిక్షలు ఉన్నాయి. అయితే, ఇవన్నీ చట్టపరిధిలో తప్పు చేశారని నిరూపితమైయితేనే. ఇప్పుడున్న టెక్నాలజీల్లో ఏదీ టెలిగ్రాఫ్, ఐటీ చట్టం పరిధిలో లేవు. కాబట్టి వాటిని సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారు. మారుతున్న టెక్నాలజీ దుర్వినియోగంపై కఠిన చర్యలు ఉండేలా చట్టసవరణలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

**సుప్రీం చీవాట్లు పెట్టినా...** భారత పౌరుల గోప్యత హక్కుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 భరోసా ఇస్తోంది. దాన్ని కాలరాసే విధంగా వ్యక్తుల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూడకుండా, వారి గోప్యతకు భంగం వాటిల్లనీయకుండా కఠినమైన ఆంక్షలు విధించింది. దేశ భద్రత, సమగ్రత, ప్రజారక్షణ కోసం కరడుగట్టిన నేరస్థులు, అనుమానితులపై చట్టబద్ధమైన అనుమతి తీసుకొని నిఘా పెట్టడానికి టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 5(2) వీలుకల్పిస్తోంది. ఉగ్రవాదులు, నక్సలైట్ల కుట్రలు, వ్యూహాలను ముందుగా పసిగట్టి అడ్డుకోవాలన్న సంకల్పంతోనే ఈ క్లాజు ప్రత్యేకమైన సందరరేలో ట్యాపింగ్‌కు వీలు కల్పిస్తుంది. అయితే, పాలకులు మాత్రం దీన్ని అడ్డంపెట్టుకొని తమ రాజకీయ, వ్యక్తిగత ప్రత్యర్థుల ఫోన్ సంభాషణలను గుట్టుగా వింటున్నారు. ఈ చర్య నేరమని 1996లోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు చివాట్లుపెట్టినా, గట్టి హెచ్చరికలు చేసినా ఖాతరు చేయడం లేదు.

# నరుకుతాం.. చంపుతాం!

వైసీపీ కార్యకర్తలు ప్లకార్డులు, ఫ్లెక్సీలు ప్రదర్శించారు. రెంటపాళ్ల ప్రాంతం సున్నితమైందని, ఇరుకైన వీధులు.. కనుక వంద మందికే పర్యటన పరిమితం చేసుకోవాలని పోలీసులు సూచించినా బుధవారం పట్టించుకోకుండా జగన్ 'అంతా నా ఇష్టం' అనేలా వ్యవహరించారు. అనుమతులతో తనకు పనిలేదని, ఆంక్షలు తనను అడ్డుకోలేవని మందీ మార్బలంతో విచ్చలవిడిగా చెలరేగుతున్న జగన్ హడావిడికి బుధవారం 2 నిండు ప్రాణాలు బలయ్యాయి.

**ఇద్దరి ప్రాణాలు బలి తీసుకున్న జగన్ పర్యటన** పల్నాడు జిల్లాలో వైసీపీ అధ్యక్షుడు జగన్ పర్యటన ఇద్దరి ప్రాణాలు బలితీసుకోవడంతో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. సత్తెనపల్లిలో న ృత్యం చేస్తూ కుప్ప కూలిన అదే పట్టణ వైసీపీ కార్యకర్త పి.జయవర్ధన్ రెడ్డి రోడ్డుపై కుప్పకూలాడు. స్థానికులు అతడ్ని ద్విచక్ర వాహనంపై ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మరణించాడని వైద్యులు స్పష్టం చేశారు. జయవర్ధన్ రెడ్డి మ ృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించిన పోలీసులు 174 సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఏటుకూరు సమీప లాల్‌పురం జాతీయ రహదారి వద్ద.. జగన్‌పై పూలు చల్లేందుకొచ్చిన చీలి సింగయ్య (53).. వైసీపీ అధినేత కాన్వాయ్ వాహనం ఢీ కొట్టడంతో కింద పడ్డాడు. అతడి భుజం మీదుగా కారు చక్రం వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డ సింగయ్యను ఆస్పత్రికి తరలించే వారే కరువయ్యారు. హైవే పెట్రోలింగ్ ఏఎసఐ రాజశేఖర్ అక్కడికి చేరుకుని సింగయ్యను జీజీహెచ్‌కు తరలించగా, అప్పటికే మరణించాడని వైద్యులు నిర్ధారించారు.

## ఉపరాష్ట్రపతితో నారా లోకేశ్ భేటీ

భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందరరేగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మరింత వేగవంతమైన అభివ ృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలను అందించాలని కోరారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీనికి ఉపరాష్ట్రపతి ధన్కర్ స్పందిస్తూ అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై ధన్కర్ వాకబు చేయగా, రూ. 64 వేల కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించామని, పనులు వేగంగా పూర్తిచేస్తామని లోకేశ్ చెప్పారు. ఈనెల 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవం సందరరేగా విశాఖపట్నంలో ప్రధాని మోదీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమం చరిత్ర స ృష్టించబోతోందని చెప్పారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశానికి గత 40 ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని తాను ఎంచుకున్నానని లోకేశ్ చెప్పగా, తాను కూడా తొలిసారి పరిచయం లేని నియోజకవర్గాన్నే ఎంచుకొని పోరాడానని ధన్కర్ అన్నారు. ఈ సందరరేగా 226 రోజులపాటు 3,132 కి.మీ.ల మేర తాను చేసిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలను కళ్లకుకడుతూ రూపొందించిన యువగళం పుస్తకాన్ని ఉపరాష్ట్రపతికి అందజేశారు. పాదయాత్ర ద్వారా ఏపీ ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేశ్ ను ఉపరాష్ట్రపతి ధన్కర్ ఈ సందరరేగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు లావు క ృష?దేవరాయలు, కేశినేని చిన్ని, పెమ్మసాని చంద్రశేఖర్, బస్తిపాటి నాగరాజు, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, సానా సతీష్, శబరి పాల్గొన్నారు.

## జగన్ పర్యటన... మరో వ్యక్తి మ ృతి

వైసీపీ అధినేత జగన్ పల్నాడు జిల్లా పర్యటనలో తీవ్ర విషాద సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ పర్యటనలో వేర్వేరు ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే, ఈ ఉదయం జగన్ కాన్వాయ్‌లోని ఓ వాహనం ఏటుకూరు బైపాస్ వద్ద సింగయ్య అనే వ ృద్ధుడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సింగయ్యను ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మ ృతి చెందారు. మరో ఘటనలో, సత్తెనపల్లి గడియారం స్తంభం వద్ద జగన్ రాక సందరరేగా ఏర్పడిన జనసందోహం, తోపులాటలో వైసీపీ కార్యకర్త జయవర్ధన్ రెడ్డి (ఆటోమొబైల్ షాపు నిర్వాహకుడు) ఊపిరాడక సొమ్మసిల్లి పడిపోయారు. వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే ఆయన మ ృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

## ఫాస్టాగ్ వార్షిక పాస్.

### ఫాస్టాగ్ వార్షిక పాస్‌ల ప్రకటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం

### ఇది రహదారి ప్రయాణంలో గొప్ప మార్పు తెస్తుందన్న పవన్

### రూ. 3వేల పాస్‌తో వాహనదారులకు ఆర్థిక వెసులుబాటు

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి పవన్ కృతజ్ఞతలు

### ఆగస్టు 15 నుంచి ఈ నూతన పాస్ విధానం అమలులోకి




జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ల వ్యవస్థపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తీసుకున్న ఈ నిర?యం, భారత రహదారి మౌలిక సదుపాయాల ప్రస్థానంలో ఒక గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని ఆయన అభివరి?ంచారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ 'ఎక్స్ (ట్విట్టర్)' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఫాస్టాగ్ వార్షిక పాస్‌లను ప్రవేశపెట్టాలన్న ప్రయాణికుల చిరకాల డిమాండ్‌కు ఈ నిర?యంతో సరైన పరిష్కారం లభించిందని పవన్ పేర్కొన్నారు. టోల్ చెల్లింపుల ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రైవేటు వాహన యజమానులకు ఈ కొత్త విధానం ఎంతో మేలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ సందరరేగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు. "రూ.3000 వార్షిక పాస్‌తో వాహనదారులకు ఆర్థికంగా ఉపశమనం కలగడమే కాకుండా, దేశవ్యాప్తంగా సున్నితమైన, వేగవంతమైన, ఎలాంటి వివాదాలకు తావులేని విధంగా హైవే ప్రయాణం సాధ్యమవుతుంది" అని జనసేనాని పేర్కొన్నారు. ముఖ్యంగా టోల్ ప్లాజాల సమీపంలో నివసిస్తూ, తరచూ ప్రయాణించే వారికి ఈ విధానం వల్ల సమయంతో పాటు ఆర్థిక భారం కూడా తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వానికి ప్రజాపాలన పట్ల ఉన్న నిబద్ధతకు నితిన్ గడ్కరీ తీసుకున్న ఈ నిర?యం ఒక నిదర్శనమని పవన్ కొనియాడారు. కాగా, ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా ప్రకటించిన సంగతి తెలిసిందే. రూ.3000 చెల్లించి ఈ పాస్‌ను పొందవచ్చని ఆయన 'ఎక్స్ (ట్విట్టర్)' లో వెల్లడించారు. గడ్కరీ చేసిన ఈ పోస్టును రీట్వీట్ చేస్తూ పవన్ కల్యాణ్ పైవిధంగా స్పందించారు. అయితే, ప్రస్తుతం కార్లు, జీపులు, వ్యాన్‌ల వంటి వాణిజ్యేతర వాహనాలకు వర్తించేలా కేంద్రం ప్రకటించిన ఈ పాస్‌కు సంబంధించిన పూర్తిస్థాయి మార్గదర్శకాలు, వర్తించే నిబంధనలు ఇంకా వెలువడాల్సి ఉంది.

# అన్నదాతల్లో ఆనందం

జూన్‌లోనే వానాకాలం పంట పెట్టుబడి సాయం అందడం ఇదే మొదటిసారి కావడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**ఫ 1.71 లక్షల రైతులకు లబ్ధి...** ప్రభుత్వ నిర?యం మేరకు రైతు భరోసా పథకానికి జిల్లాలో 1,71,307 మంది రైతులు అర్హత కలిగి ఉన్నట్లు బ్యాంకర్ల సమాచారం మేరకు ప్రభుత్వం గుర్తించింది. వారికి నగదు జమ చేసేందుకు 205 కోట్ల 11 లక్షల ఆరు వేల 234 రూపాయలు అవసరం అవుతాయని గుర్తించారు. వానాకాలం కోసం జిల్లాలో వివిధ రకాల పంటలు 3.18 లక్షల ఎకరాల్లో సాగవుతాయని అధికారులు ప్రణాళిక రూపొందించారు. కాగా జిల్లా వ్యాప్తంగా వానాకాలం సాగుకు సంబంధించి రైతు భరోసా కింద బుధవారం వరకు లక్షా 13వేల 886 మంది రైతులకు లబ్ది చేకూరగా, రూ. 86 కోట్ల 42 లక్షల 50వేల 138 రూపాయలు బ్యాంకు అకౌంట్లలో నగదు జమ అయింది.

**మండలాల వారీగా రైతులకు చెల్లించిన నగదు..** రైతు భరోసా పథకం కింద వానాకాలం సాగు కోసం జిల్లాలో మొత్తం అర్హులైన రైతులను 1, 71,307 మందిని ఎంపిక చేయగా, రూ. 205 కోట్ల 11 లోల 6వేల 234 నగదు అవసరం ఉంటుందని భావిస్తున్నారు.

– బెల్లంపల్లి మండలంలో 6,165 మందిని ఎంపిక చేయగా రూ. 7 కోట్ల 53 లక్షల ఏడు వేల 978 నగదు అవసరం కాగా ఇప్పటి వరకు 3,786 మందికి రూ. 2 కోట్ల 93 లక్షల 48వేల 568 నగదు బ్యాంకుల్లో జమ చేశారు. – కాసిపేట మండలంలో 5,668 మంది రైతులను ఎంపిక చేయగా ఇప్పటి వరకు 3,701 మందికి.. మూడుకోట్ల 10 లక్షల 35వేల 375 రూపాయలు జమ చేశారు. – తాండూరు మండలంలో 8,407 మందికి గాను 5,120 మందికి నాలుగు కోట్ల 29 లక్షల 63వేల 607 రూపాయలు జమ చేశారు. – భీమిని మండలంలో 8,013 మందికి గాను 4,337 మందికి నాలుగు కోట్ల ఒక లక్షా రెండు వేల 43 రూపాయలు చెల్లించారు. – కన్నెపల్లి మండలంలో 8,928 మందికి గాను 5,363 మందికి నాలుగు కోట్ల 60 లక్షల 26వేల 772 రూపాయలు జమచేశారు. – నెన్నెల మండలంలో 9,109 మందికి గాను 6,263 మందికి ఐదు కోట్ల 66వేల 701 రూపాయలు చెల్లించారు. – వేమనపల్లి మండలంలో 7,297 మందికిగాను 5,505 మందికి నాలుగు కోట్ల 31 లక్షల 84వేల 963 రూపాయలు జమ చేసింది. – భీమారం మండలంలో 5583 మందికిగాను 3578 మందికి రెండు కోట్ల 81 లక్షల 89వేల 849 రూపాయలు చెల్లించారు. – చెన్నూరు మండలంలో 16,203 మందికి గాను 10,737 మందికి చెల్లించిన నగదు ఎనిమిది కోట్ల 66 లక్షల 26వేల 156 రూపాయలు.

– జైపూర్ మండలంలో 16,336 మందికి గాను 8888 మందికి ఐదు 5 కోట్ల 88 లక్షల 10వేల 615 రూపాయలు జమ చేశారు.

– కోటపల్లి మండలంలో 13,396 మందికి గానూ 9244 మందికి అందించిన నగదు ఏడు కోట్ల 78 లక్షల 22 వేల 593 రూపాయలు.

– మందమర్రి మండలంలో 6,822 మందికిగాను 4,194 మందికి మూడు కోట్ల 17 లక్షల 94వేల 201 రూపాయలు చెల్లించారు. – దండేపల్లి మండలంలో 17,375 మందికిగాను 12,958 మందికి తొమ్మిది కోట్ల 21 లక్షల 61వేల 282 రూపాయలు జమ చేసింది. – హాజీపూర్ మండలంలో 9,839 మందికిగాను 6,638 మందికి జమ చేసిన నగదు నాలుగు కోట్ల 64 లక్షల, 47వేల 794 రూపాయలు. – జన్నారం మండలంలో 15,495 మందికిగాను 12,129 మందికి ఎనిమిది కోట్ల 40 లక్షల 8వేల 782 రూపాయలు చెల్లించారు. – లక్షెట్టిపేట మండలంలో 14,239 మందికి గాను 10,399 మందికి అందిన నగదు ఏడు కోట్ల 21 లక్షల 61వేల 968 రూపాయలు. – మంచిర్యాల మండలంలో 1369 మందికిగాను 546 మందికి రూ. 35 లక్షల 13వేల 958 – నస్పూర్ మండలంలో 1063 మందికిగాను 500 మందికి రూ. 35 లక్షల 84వేల, 911 నగదును ఇప్పటి వరకు ప్రభుత్వం బ్యాంకుల్లో జమ చేసింది.



## కాంగ్రెస్ నాయకుల సంబరాలు

రాష్ట్ర ప్రభుత్వం రైతుల పెట్టుబడి సాయం కోసం రైతు భరోసా నిధులను విడుదల చేయడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ఐబీలో నాయకులు బాణాసంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అద్యక్షుడు ఎండీ ఆరీఫ్, మండల అధ్యక్షుడు పింగిళి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు పూర?చందర్‌రావు, చింత అశోక్, యూత్ అధ్యక్షుడు రాందేని చిన్నవెంకటేష్, బొప్పు సుమన్, నాయకులు పాల్గొన్నారు.

# తుంగభద్ర నది తీరాన పవిత్రమైన మంత్రాలయం పుణ్యక్షేత్రంలో
# ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ




## పవిత్రమైన మంత్రాలయం పుణ్యక్షేత్రం సన్నిధిలో యోగా చేయడం అదృష్టం ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్.

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** తుంగభద్ర నది తీరాన పవిత్రమైన మంత్రాలయం పుణ్యక్షేతన ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు.. బుధవారం ఉదయం పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం వారి సౌజన్యంతో ఆదోని సబ్ కలెక్టర్ గారి ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగ మాసోత్సవాల కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. ఈ సందరరేగా ఆదోని సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పవిత్రమైన మంత్రాలయం సన్నిధిలో యోగా చేయడం ఒక అరుదైన అదృష్టమన్నారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవనంలో యోగా ను భాగం చేసుకోవాలన్నారు. మారుతున్న జీవన శైలిలో ఒంటరితనం, ఒత్తిడి, ఎక్కువగా ఉండటం వలన అనారోగ్యం వచ్చే అవకాశాలు ఉంటాయని వాటిని నియంత్రణ చేసేందుకు యోగా మంచి సాధనమన్నారు అందుకు గాను మనం మన జీవనశైలిలో యోగా ను ఒక అలవాటుగా చేసుకోవాలన్నారు. స్వరా?ంధ్ర విజన్ 2047 లో హ్యాపీ లివింగ్ లో భాగంగా యోగా ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు.. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు కొంత సమయాన్ని యోగాకు కేటాయించి ఆరోగ్యమైన జీవితాన్ని జీవించాలని కోరారు. మంత్రాలయం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సుభుదేంద్ర తీర్థులు స్వామి వారు మాట్లాడుతూ యోగా యావత్ మానవాళికి సంబంధించిన పక్రియ అన్నారు. ప్రతి ఒక్క జీవి ఆయుష నియంత్రించుకోవడానికి యోగా అవసరం అవుతుందని, కొన్ని వేల వందల సంవత్సరాల క్రితం ఎఋీషులు, మునులు ఆచరణ చేయడం ద్వారా ఆయుషను పెంచుకున్నారన్నారు... వారి ఆచరణలను ప్రధాన మంత్రి వర్యులు నరేంద్ర మోడీ గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకొని ప్రతి ఒక్క మానవాళి జీవితా ఆరోగ్య ఆయుషును పెంపొందించడం కొరకు చేస్తున్న క ృషి అభినందనీయమన్నారు. భారతదేశ సంస్క ృతిని విశ్వప్రపంచానికి తీసుకెళుతున్న గొప్ప కార్యక్రమం యోగా



కార్యక్రమం అన్నారు. యోగా చేయడం ద్వారా శరీరాన్ని, శ్వాసని, అవయవాలను, మనసును ఆరోగ్యవంతంగా ఉంచుకోవచ్చునన్నారు.. ప్రజలందరూ యోగా కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని కోరుకుంటున్నాను అన్నారు.. కార్యక్రమం అనంతరం ఆయుష్ డాక్టర్స్ ప్రసాద్, మునిస్వామి, సెట్కూరు సీఈవో వేణుగోపాల్, యోగా మాస్టర్స్ కు ఆదోని సబ్ కలెక్టర్ శాలువాతో సన్మానించారు... కార్యక్రమంలో మంత్రాలయం మఠం మేనేజర్ శ్రీనివాసులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, సెట్కూరు సీఈవో వేణుగోపాల్, మంత్రాలయం టిడిపి ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, పర్యాటకశాఖ అధికారి విజయ, డిపిఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.ల



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల నియోజకవర్గంలో మంత్రి ఫరూక్ తనయుడు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. ప్రజలు ఆపద సమయాల్లో అందించే మెడికల్ రీయబర్స్మెంట్ ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు 20 మంది లబ్ధిదారులకు 17 లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గత రెండు రోజులతో పాటు ఈరోజుతో కలుపుకొని దాదాపు నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా 37 లక్షల 50 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని తెలిపారు . కూటమి ప్రభుత్వం అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ఆర్థికంగా ఆదుకునేందుకు సహాయ నిధిని అందిస్తున్నట్లు తెలిపారు . నంద్యాల టౌన్ , నంద్యాల మండలం మరియు గోస్పాడు మండల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు . ముఖ్యమంత్రి సహాయ నిధిని అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రులు నారా లోకేష్ , ఎన్ఎండి ఫరూక్ లతో పాటు ఫిరోజ్ , ఫయాజ్ లకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టిడిపి కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా 12 వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ పుట్టినరోజు వేడుకలు.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల 12 వార్డు కౌన్సిలర్ , టిడిపి యువ నాయకులు కండే శ్యాంసుందర్ లాల్ 58 వ పుట్టినరోజు వేడుకలను నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొనడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందరరేగా పలువురు టిడిపి నాయకులు , మీడియా ప్రతినిధులు వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు






## మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య..

**మహానంది, పల్లె వెలుగు న్యూస్** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం ఆర్ ఎస్ గాజులపల్లె గ్రామంలోని ఎంపీ యూపీ పాఠశాలలోని విద్యార్థులందరికీ జనసేన పార్టీ నాయకులు నల్లబోతుల మల్లికార్జున ఆధ్వర్యంలో నోట్ బుక్స్,స్టేషనరీ ఉచితంగా పంపిణీ చేశారు.అనంతరం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేశారు. అదేవిధంగా జనసేన, టీడీపి నాయకులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. విద్యార్థులు చక్కగా చదువుకొని, మంచి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మంచి విద్య, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ అందిస్తూ, నాణ్యమైన భోజనం సమకూరుస్తున్నామన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. జనసేన నాయకుడు నల్లపోతుల మల్లికార్జున మాట్లాడుతూ..గత ఐదు సంవత్సరాల నుండి ఎంపీ యూపీ స్కూల్ నందు 1వ తరగతి నుంచి 5 వ తరగతి, విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరి అందించడం జరుగుతుందని, అందులో భాగంగా ఈ విద్యా సంవత్సరం కుడా విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరి అందించడం జరిగిందన్నారు. పాఠశాల అభివ ృద్ధికి ఎల్లప్పుడూ జనసేన పార్టీ తోడుగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి బంగారం లాంటి భవిష్యత్తుకు బాటలు వేసుకుని అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు ప్రైవేట్ పాఠశాలల కంటే చక్కగా ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యావంతులైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని గుర్తు చేశారు. విద్యార్థులకు మంచి విద్యను అందించడం జరుగుతుందన్నారు. జనసేన మండల అధ్యక్షుడు రామయ్య మాట్లాడుతూ..రక్తదానం మరొకరి జీవితానికి వెలుగులు నింపుతుందని, రక్తదానం చేయండి ప్రాణదాతలు కండని,అత్యవసర సమయాల్లో ప్రాణాలను తిరిగి తెచ్చే రక్తాన్ని దానంగా ఇవ్వడం మహాదానమని, రక్తదానం మరొకరికి ప్రాణ దానమని, అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడుతుందన్నారు. ఒక వ్యక్తి పది మంది ప్రాణాలు కాపాడే అదుతే అవకాశం రక్తదానం వల్ల లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు విజయ్ ,బాసం రాముడు గౌడ్, కాకర్ల శివ, ఉల్లి మధు, మిద్దె శివ, పాశం శ్రీనివాసులు,కిరణ్, కొండమామల చక్రపాణి,అశోక్ కుమార్, శ్రీరాములు, శాలు భాష, మహేశ్, ప్రసాద్, కళ్యాణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ విద్యాసంస్థలందు ఘనంగా యోగాంధ్ర దినోత్సవ వేడుకలు.





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం సందరరేగా అఖిలభారత వాణిజ్య మరియు పరిశ్రమల వేదిక ఆధ్వర్యంలో నారాయణ విద్యాసంస్థలందు యోగానంద కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నూర్ భాష సంఘం మాజీ చైర్మన్ ఢా.బాబన్ , రెడ్ క్రాష్ సొసైటీ డైరెక్టర్ దస్తగిరి , బీజేపీ మేడ మురళీధర్, టీడీపీ నాయకులు లాయర్ రామచంద్రరావు, ఆర్టీసీ ఆర్ఎం రజియా సుల్తానా , యువ నాయకులు డి.రాజా హుస్సేన్ , చల్లా రమేష్, బద్రి శెట్టి రవికుమార్ మరియు కూటమి సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ యోగా అవసరాన్ని ప్రాముఖ్యతను విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలియజేశారు. యోగా అనగా ఆధ్యాత్మిక వ్యాయామ సాధన అంతేకాకుండా యోగా అంటే శ్వాస మీద ద్రాశాని భక్తులు సూచించారు. యోగా అనేది నిండు నూరేళ్ల పాటు అనరాగ్యాలను దూరం చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరిచేది మానసిక శారీరక రుగ్మతులను దూరం చేసి ప్రశాంతంగా ఉంచినది అని వక్తలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల ఏజీఎం ప్రశాంత్ , క్లస్టర్ ప్రిన్సిపాల్ సునీత , ఆర్ఐ చంద్రమౌళి , ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సింధూర్ లో విశేష సేవలందించిన నంద్యాల వాసి షేక్ జాఫర్ షరీఫ్ ని ఘనంగా సన్మానించిన ఎన్ ఎం డి ఫిరోజ్.

**పల్లె వెలుగు నంద్యాల.** దేశ రక్షణలో భాగంగా పాకిస్తాన్ ఉగ్రముఖలకు తగిన గుణపాఠం నేర్పించేందుకు ఆపరేషన్ సింధూర్ కమాండ్ కంట్రోల్ రూం నందు అపురూపమైన సేవలందించిన నంద్యాల వాసి షేక్ జాఫర్ షరీఫ్ ని తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎన్ ఎం డి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలకు చెందిన షేక్ జాఫర్ షరీఫ్ భారత సైన్యంలో ఆర్.ఎచ్.ఎం - టెక్నికల్ ఇన్ స్ట్రక్టర్ - కంట్రోల్ %ఎ% రిపోర్టింగ్ విభాగంలో 2006 నుండి పనిచేస్తున్న జాఫర్ , గత 20 సంవత్సరాలలో తన సాంకేతిక నైపుణ్యంతో విశేషంగా సేవలందించారన్నారు. అదే విధంగా ఆధునిక వాయుసేన వ్యవస్థలపై లోతైన పరిజ్ఞానం ఉన్న ఆయన, ఇటీవల నిర్వహించిన "ఆపరేషన్ సింధూర్" లో భాగంగా వెస్ట్రాన్ కమాండ్ - ఆపరేషన్ రూమ్, చండీమందిర్, చండీగఢ్ వద్ద కీలకపాత్ర పోషించారు. ఆయన సేవలను గుర్తించి, 2025 మే 13న ఆయనకు మేన్ ఇన్ డిస్పాచ్ - ఆపరేషన్ సింధూర్ మేడల్ ను మేజర్ జనరల్ అర్జున్ సింగ్ రాథోడ్ చేతులా మీదుగా స్వీకరించడం జరిగిం దన్నారు.అదేవిధంగా అల్ ఇండియా టెక్నికల్ ఇన్ స్ట్రక్టర్స్ కాంపిటీషన్ లో 400 మంది సభ్యుల్లో ప్రథమ బహుమతిని కూడా సాధించడం నంద్యాల వాసులందరికీ గర్వ కారణమని తెలిపారు. నంద్యాలకు చెందిన అన్ని రంగాల్లో వ ృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్తున్నారని, దేశ సేవలో కూడ నంద్యాల వాసి పాలుపంచుకోవడం నంద్యాల వాసులందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. యావత్తు దేశం సైనుకుల త్యాగాలకు రుణపడి ఉందని, వారి సేవలను ఇంతలా కొనియాడినా తక్కువే అని ఈ సందర్భంగా హ



ృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రావినూతల దుర్గాప్రసాద్,జాఫర్ తండ్రి షేక్ జబ్బార్, విశ్వనాథ్, నందలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలు దొంగలించే నిందితుడు అరెస్టు...







**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**రూ. 35 లక్షల విలువ చేసే 30 ద్విచక్ర వాహనాలు స్వాధీనం.**

**మూడున్నర నెలల్లోనే 5 వేల సిసి టివి కెమెరాలు ఏర్పాటు చేశాం.**

**సిసికెమెరాల సహాయంతో ఈ కేసును సులువుగా ఛేధించాం.**

**కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ మరియు నిధులతో మరిన్ని సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తాం.**

**గస్తీలు పెంచి పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తాం.**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** 35 లక్షల విలువ చేసే 30 ద్విచక్ర వాహనాలు దొంగలించిన నిందితున్ని గోనెగండ్ల పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో నిందితుని వివరాలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మీడియా సమావేశంలో వెల్లడించారు.

**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...** కర్నూలు, ఎమ్మిగనూరు , గోనెగండ్ల ప్రాంతాలలో బైక్ లు దొంగలిస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయన్నారు. స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసి ముద్దాయిని పట్టుకోవడాని చర్యలు చేపట్టామన్నారు. ఈ రోజు గోనెగండ్ల మండలం కు చెందిన కుర్వ వెంకటేష్ నుండి 30 బైక్ లు రికవరీ చేయడం జరిగిందన్నారు. కర్నూలు , ఎమ్మిగనూరు, గోనెగండ్ల, దేవనకొండ , కోడుమూరు , ఓర్వకల్లు తదితర ప్రాంతాలలో 30 ద్విచక్ర వాహనాలను దొంగలించినట్లు ఒప్పుకున్నాడన్నారు.ఆ బైక్ చాస్ నెంబర్ ద్వారా బైక్ లకు సంబంధించిన ఓనర్లకు బైక్ లు అప్పగిస్తామన్నారు. మరో ఇద్దరు బైక్ నిందితులు ఉన్నట్లు తెలిసింది, వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. మరిన్ని బైక్ లను కూడా రికవరి చేస్తామన్నారు. చోరి చేసిన బైక్ లను జొన్నగిరి ప్రాంతాలలో పొలాల పనులు చేసుకునే రైతులకు అమ్మివేశాడన్నారు. పొలలాకు వెళ్లే రైతులకు రూ. 4 వేలు, 5 వేలకు ఇద్దరి కి అమ్మివేశాడన్నారు. పార్కింగ్ చేసిన వాహనాలను అప్పటికప్పుడు దొంగలించడం, వెంటనే అమ్మి వేయడం చేసేవాడన్నారు. పోలీసుల తనిఖీల్లో దొంగలించిన వాహనాలు బయట పడ్డాయన్నారు. 28 బీట్స్ ను అన్నింటిని ఈ - బీట్స్ గా చేశామన్నారు. గస్తీలు పెంచి పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో మూడు న్నర నెలల్లోనే దాదాపు 5 వేల సిసిటివి కెమెరాలను ప్రజల సహాకారంతో ఏర్పాటు చేశామన్నారు. ఆ సిసి కెమెరాల సహాయంతో ఈ కేసును సులువుగా ఛేధించడానికి వీలయిందన్నారు. కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు పట్టణాలలో కూడా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (%జూ=%) మరియు %వీా% నిధులు, మున్సిపల్ నిధులతో మరిన్ని సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎక్కడైనా వాట్సాప్, టెలి గ్రాం గ్రూపులలో %ూూఖ% ఫైల్స్ వస్తే వాటిని క్లిక్ చేయకూడదు, ఓపెన్ చేయకూడదన్నారు. మీడియా వారు కూడా సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన చేయాలన్నారు.

**ముద్దాయి వివరాలు:-** 1.కురువ వెంకటేష్, వయస్సు:20 సంవత్సరాలు, తండ్రి పేరు:కురువ బజారీ, పెద్దమర్రివీడు గ్రామం, గోనెగండ్ల మండలం. కర్నూల్ జిల్లా.

నిందితుని నుండి స్వాధీనం చేసుకొన్నవి....రూ. 35 లక్షల విలువ చేసే 30 ద్విచక్ర వాహనాలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ %ాణూూ% ఉపేంద్ర బాబు ఆధ్వర్యంలో గోనెగండ్ల %జ× ా%. విజయ భాస్కర్ మరియు సిబ్బంది బృందంగా ఏర్పడి గోనెగండ్ల పోలీసు స్టేషన్ క్రైమ్ నెం. 140/2025 %ఖ/ూవష 303(2) దీఙూ-2023 ౘ జతీ. చీశీ. 141/2025 ఖ/ూవష 303(2) దీఙూ%-2023 కేసులోని ముద్దాయిని ఈ రోజు ఉదయం 6 గంటల కు రాబడిన సమాచారం మేరకు గోనెగండ్ల గ్రామం ఊరి బయట పెద్దమర్రివీడు గ్రామం రోడ్డు లో గల సుంకులమ్మ గుడి వద్ద ద్విచక్ర వాహనాలు దొంగిలించిన ముద్దాయిని అరెస్ట్ చేశారు.

**నిందితుని నేపథ్యం:** నిందితుడు కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగించేవాడు. ఇతనికి మద్యం, తదితర చెడు అలవాట్లు ఉండటంతో కూలి పనుల నుండి వచ్చే ఆదాయం ఖర్చులకు మరియు కుటుంబ పోషణ కు సరిపోయేది కాదు. ఎలాగైనా సులువుగా డబ్బులు సంపదించాలని నిర?యించుకున్నాడు. ఈ క్రమంలో మోటార్ బైక్ లను దొంగిలించడము చాల సులభమని చెప్పుకోచ్చాడు. బస్టాండ్లు మరియు ఇళ్ల ముందర పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలను టార్గెట్ చేసుకున్నాడు. నకిలీ తాళాల సహాయంతో ద్విచక్ర వాహనాలను అపహరించడం మొదలు పెట్టాడు. వీటన్నింటినీ గోనెగండ్ల మండలం పెద్దమర్రివీడు గ్రామంలో తన పాత ఇంటిలో దాచిపెట్టాడు.

**నగదు రివార్డులతో అభినందించిన ... జిల్లా ఎస్పీ.** ద్విచక్ర వాహనాల దొంగను అరెస్టు చేయడంలో కృషి చేసిన గోనెగండ్ల సి.ఐ %ూ%. విజయ భాస్కర్ మరియు %ఎజ%'%ం, చీ%. తేజేశ్వర కుమార్, %ఖ%. దేవరాజు %ూజ%'%ం`%.రాజు, %ఖ%.లక్ష్మీకాంత్, %జు%. వీరేష్ గౌడ్, %వీ%. బ్రహ్మయ్య , %+%. శ్రీనివాసులు, %ూ%. రమేష్ లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ నగదు రివార్డులు అందజేసి అభినందించారు.

# అందరినీ ఆదుకుంటాం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 18 :** తల్లికి వందనం పథకం ద్వారా ఖాతాలలో నగదు జమ కాని వారందరినీ గుర్తించి ఆదుకుంటామని తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. బుధవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం చిన్నదేవలాపురం గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి చెందిన క్లస్టర్లు యూనిట్ ఇంచార్జీలు బూత్ కన్వీనర్లు తోపాటు మండల అధ్యక్షుడు ఉమ్మడి రామకృషా?రెడ్డి నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కంచర్ల సురేష్ రెడ్డి,మనోహర్ చౌదరి తదితరులు పర్యటించారు. తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధి పొందని వారందరినీ గుర్తించారు. రెవిన్యూ అధికారులు గ్రామాలలో రీ సర్వే నిర్వహించినప్పుడు సర్వే నిర్వహించిన తర్వాత అందుకు సంబంధించి ఎల్పీ నెంబర్లు పొందుపరచలేదని ఈ కారణంగా చాలామంది పేద ప్రజలు భూములు ఎక్కువ ఉన్నాయన్న కారణంగా పథకానికి లబ్ధి పొందలేకపోయారు. దీంతోపాటు సంవత్సరాల ఆదాయము తో పాటు ఫోర్ వీలర్లు మిగతా కారణాల కారణంగా లబ్ధి పొందలేదన్న విషయాన్ని కూడా గుర్తించారు. వీటన్నింటినీ సేకరించి విచారణ జరిపి వీరికి కూడా తల్లికి వందనం పథకం వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని నిర?యించారు. మేరకు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను నారాయణపురం చిన్నదేవలాపురం గ్రామాలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు వెంకట చౌడయ్య, శేషుకుమారీలకు సమర్పించారు

# అటవీ సంరక్షణకు చర్యలు




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 18:** అటవీ సంరక్షణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు అటవీ శాఖ అధికారులు ప్రకటించారు. నంద్యాల డిటిపిటి అనురాగ్ మీనా ఉత్తర్వుల మేరకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝా, ఆదేశానుసారం నారాయణపురం గ్రామం నందు వైల్డ్ లైఫ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో డబ్ల్యూ సిసిబి సదరన్ రీజియన్ చెన్నై వారి ఆధ్వర్యంలో నారాయణపురం మరియు అటవీ ఫ్రిడ్జ్ విలేజెస్ గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైల్డ్ లైఫ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో వారు మాట్లాడుతూ అటవీ జంతువులను ఏ విధంగా సంరక్షించాలి వాటి వల్ల మానవునికి కలిగే ప్రయోజనాల గురించి అటవీ చట్టాల ప్రాముఖ్యత చట్టాలపై ప్రజలకు కావాల్సిన అవగాహనను గురించి వివరించారు. ఇతర సభ్యులు మాట్లాడుతూ అటవీ సంరక్షణ వల్ల సకల జీవకోటి మను గడకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. అటవీ జంతువుల సంరక్షణకు వారికి ఉండవలసిన బాధ్యత గురించి వివరిస్తూ ప్రజలందరూ బాధ్యతాయుతంగా అటవీ చట్టాలకు లోబడి సంరక్షణ చర్యలు చేపట్టడం వల్ల జీవకోటికి మాత్రమే కాకుండా భావితరాల మనుగడకు స్వఛమైన వాతావరణాన్ని అందించే అవకాశం ఉంటుందని అన్నారు. దీనికి ప్రజలంతా కలిసికట్టుగా కృషి చేయవలసిన బాధ్యత ఉందని సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూ సి సి బి సదరన్ రీజియన్ చెన్నై సభ్యులు రాజశేఖర్, యాసిక గోయల్ జయప్రకాష్ వడివేలు రీసెర్చ్ ఆఫీసర్ శ్రీధర్ ఎఫ్ ఎస్ ఓ నాగరాజు, ఏబీవో రాజేష్, ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు




# అంబేద్కర్ విగ్రహ పనులు ప్రారంభించకపోవడం దారుణం . ఎస్ డి పి ఐ .



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన చేసి ఇప్పటివరకు పని మొదలు పెట్టకపోవడం అంబేద్కర్ ని అవమానించడమే అని సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియానంద్యాల అసెంబ్లీ నాయకులు ఈరోజు నంద్యాల మున్సిపాలిటీలోని అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన స్థలాన్ని సందర్శించి, అక్కడ ఇంతవరకు అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు పనులు ప్రారంభం కాకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, వివిధ పార్టీల నాయకుల డిమాండ్ మేరకు ఏప్రిల్ 14వ తేదీన న్యాయశాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ , నంద్యాల జిల్లా కలెక్టర్ , నంద్యాల మున్సిపల్ కమిషనర్ అక్కడ అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన చేయడం జరిగింది. శంకుస్థాపన చేసి రెండు నెలలు పూర్తయినా కూడా ఇంతవరకు అక్కడ ఒక ఇటుక కూడా వేయకపోవడం చాలా బాధాకరమని అన్నారు . ఈ చర్య ద్వారా భారత దేశ మొదటి న్యాయశాఖ మంత్రి అంబేద్కర్ ని అవమానించడమే అని పేర్కొన్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నంద్యాల పర్యటనకు విచ్చేస్తున్నారని సందరరేగా హడావుడిగా కోటీ 70 లక్షలు నంద్యాల మున్సిపాలిటీ లో శాంక్షన్ చేయించుకుని ఆయనకు స్వాగతం పలకాలని ఏర్పాటు చేసి ,అందులో కొంత సొమ్మును కూడా ఖర్చు చేయడం హడావుడిగా జరిగింది. కానీ అదే అంబేద్కర్ విగ్రహానికి ఇంతవరకు పనులు ప్రారంభించకపోవడం చాలా హేయమైన చర్య అని, నంద్యాల మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని చెప్పారు. వెంటనే అక్కడ పనులు ప్రారంభించి అంబేద్కర్ విగ్రహానికి పూర్తి చేయాలని లేని పక్షంలో అక్కడ ఎస్ డి పి ఐ నే అంబేద్కర్ విగ్రహాన్ని తీసుకువచ్చి పెడుతుందని హెచ్చరించారు. నంద్యాల అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మక్బూల్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వం మరియు నంద్యాల మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి నంద్యాల పట్టణ ప్రజలకు అంకితం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల అసెంబ్లీ ఉపాధ్యక్షులు మాజీద్ ఖాన్ ,జిల్లా కార్యదర్శి సుల్తాన్ , కరిముల్లా , అసెంబ్లీ నాయకులు సులేమాన్, అత్తర్ హుస్సేన్, నూరుల్లా, మొహమ్మద్ అలీ,సోహెల్, ముజీబ్, సాబీర్, ఖాదర్, ఖాజా హుస్సేన్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి

## కర్నూలు జిల్లా కాంగ్రెస్ నాయకుల ఏకగ్రీవ తీర్మానం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కర్నూలు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ, మాజీ డిసిసి అధ్యక్షులు ఏఐసిసి సభ్యులు యం సుధాకర్ బాబు అధ్యక్షతన జరిగిన కర్నూలు జిల్లా కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమావేశంలో మొన్న జరిగిన కర్నూలు జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి పార్టీ బలోపేతం కోసం పలు సూచనలు చేసినదని అందులో భాగంగా ఈరోజు సుధాకర్ బాబు సుధాకర్ బాబు అధ్యక్షతన కర్నూలు జిల్లా కాంగ్రెస్ నాయకులందరూ సమావేశమై పలు విషయాలు చర్చించుకున్నారని అందరి ఏకాభిప్రాయం తో ఏ విధంగా ముందుకు వెళ్తే పార్టీ బలోపేతం అవుతుందో ఆ విధంగా నడుచుకుందామని కర్నూలు జిల్లా కాంగ్రెస్ నాయకులు అందరూ ఏకగ్రీవంగా తీర్మానించారనీ సుధాకర్ బాబు తెలియజేశారు. త్వరలో కర్నూలు జిల్లా కాంగ్రెస్ నాయకులము వైఎస్ షర్మిలా రెడ్డి కలిసి కర్నూలు జిల్లా కాంగ్రెస్ సమస్యలు తెలియజేస్తామని సుధాకర్ బాబు తెలియ చేశారు. సమావేశ అనంతరం కర్నూలు జిల్లా కాంగ్రెస్ నాయకులందరూ చేతులు కలిపి శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, రాహుల్ గాంధీ జిందాబాద్, సోనియా గాంధీ జిందాబాద్, కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష?, నియోజక వర్గాల కోఆర్డినేటర్లు ఎమ్మిగనూరు ఏం కాశీంవలి, పత్తికొండ బి క్రాంతి నాయుడు, ఆదోని రమేష్ యాదవ్, కోడుమూరు అనంతరత్నం మాదిగ,

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బి మహేంద్ర నాయుడు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, కేకేసి సెల్ జిల్లా చైర్మన్ ఎజాస్ అహ్మద్, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రెటరీ వై మారుతీ రావు, కిసాన్ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు పోతుల శేఖర్, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు రియాజుద్దీన్, సయ్యద్ నవీద్, దిలీప్ ధోక, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ నూర్, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎంలూరి లాజరస్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, ఏ వెంకట సుజాత, కాంగ్రెస్ నాయకులు షేక్ మాలిక్, డబ్ల్యూ సత్యరాజు, అబ్దుల్ హై, శ్రీనిద్ రాయల్, దేవనకొండ డాక్టర్ వెంకప్ప, రామకృషా?రెడ్డి, సాయినాథ్, జాన్ సదానందం, ఐ ఎన్ టి యు సి ఎన్ సుంకన్న, ఆర్ ప్రతాప్, కే రవి మొదలగు వారు పాల్గొన్నారు.

## శ్రీ విజయేంద్ర తీర్థుల ఆరాధన మహోత్సవానికి మంత్రాలయ పీఠాధిపతినీ ఆహ్వానం

**హొళగుంద. పల్లె వెలుగు జూన్ 18** స్థానిక మండలంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో వెలసిన శ్రీ విజయేంద్ర తీర్థ స్వాముల ఆరాధన మహోత్సవ కార్యక్రమానికి మంత్రాలయ పీఠాధిపతి సుబుదీంద్ర తీర్థ శ్రీపాదంగలవారిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేసినట్లు శ్రీ విజయేంద్ర తీర్థ స్వాముల మండలి సభ్యులు తెలిపారు. మంత్రాలయ పీఠాధిపతి ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 20 నుంచి 24 వరకు ఆరాధన మహోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని ఈ ఆరాధన మహోత్సవాల్లో భాగంగా ఆరాధన, పూజలు, అభిషేకాలు జరిగి 24న మహా రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తూ మేళాలు,బజనలు,కోలాటాలు మధ్య స్వామివారి మీ ఊరేగింపుగా తీసుకువెళ్లి కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ప్రతి ఒక్కరు హాజరు కావాలని తెలిపారు.



## ఏలూరు జిల్లాలో ఆయిల్ ఫామ్‌కు ప్రోత్సాహం: మంత్రి నాదెండ్ల మనోహర్

ఏలూరు జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఈ ఏడాది జిల్లాలో 15 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ పంటను విస్తరించడమే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బుధవారం ఆయన పెదవేగిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రాన్ని (ఐఐఓపీఆర్) సందర్శించారు. ఈ సందరరేగా ఆయిల్ ఫామ్ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు, ఆయిల్ ఫామ్ కంపెనీల ప్రాసెసర్లతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫామ్ పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలపై ప్రధానంగా చర్చించారు. అధిక దిగుబడినిచ్చే నూతన వంగడాలు, కోకో వంటి అంతర పంటల సాగుపై అవగాహన, డెల్టా భూముల్లో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించడం, వరి, పొగాకు వంటి సంప్రదాయ పంటల నుంచి ఆయిల్ ఫామ్ వైపు పంటల వైవిధ్యీకరణ, ఆయిల్ ఫామ్ సాగులో యాంత్రీకరణ

# అందరి మెప్పుతోనే మనేకుర్తిలో కనకదాసు విగ్రహ ఏర్పాటు..

### గ్రామంలో ఆధిపత్యం కోసం హైకోర్టు ద్వారా విగ్రహాన్ని తొలగించే యత్నం సరికాదు.. జాతీయ రహదారికి ఇబ్బంది కలిగితే స్వచ్ఛందంగా విగ్రహాన్ని తొలగిస్తాం..



**హొళగుంద. పల్లె వెలుగు జూన్ 18** ఆలూరు మండలం మనేకుర్తి గ్రామంలో కుల మతాలకతీతంగా అన్ని సామాజిక వర్గాల ఆమోదంతో నేషనల్ హైవే 167 జాతీయ రహదారి ప్రక్కన గ్రామ పంచాయతీ తీర్మానంతో కురువల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ భక్త కనకదాసు విగ్రహాన్ని గ్రామ ప్రజలు ఏర్పాటు చేశారని గ్రామ మాజీ సర్పంచ్ రంగస్వామి మాజీ సింగల్ విండో చైర్మన్ నాగేంద్ర అన్నారు ఈ విగ్రహ ఏర్పాటు ను చూసి జీరి?ంచుకోలేక గ్రామంలో నలుగురు వ్యక్తులు ప్రజలకు దుష్ప్రచారాలు చేస్తూ ప్రజల మద్దతుతో ఆ విగ్రహాన్ని తొలగించాలని చూశారు కానీ గ్రామ ప్రజలు ఆ నలుగురి దుర్బుద్ధిని గమనించి వారిని చీత్కరించారు అయినా పట్టు విడవకుండా గ్రామ ప్రజలు సహకారం లేదని తెలుసుకొని ఏ విధంగానైనా విగ్రహాన్ని తొలగించాలని పట్టుబట్టి ఆర్ అండ్ బి అధికారులకు రెవెన్యూ అధికారులకు పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు కోర్టుని ఆశ్రయించడం జరిగింది కోర్టును ఆశ్రయించిన సమాచారం గ్రామ ప్రజలకు తెలియకుండా కోర్టు ద్వారా అక్కడ విగ్రహ ఏర్పాటు చేయకూడదని స్టేటస్కో తీసుకురావడం జరిగింది.. ఆ స్టేటస్కో పై గ్రామ ప్రజలు కూడా హైకోర్టును ఆశ్రయించారు త్వరలోనే మధ్య%శీ%తర ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉందని కావున అధికారులు కూడా సమయమనం పాటించాలని నేషనల్ హైవే రోడ్డు పనులకు విగ్రహం వల్ల ఏవైనా ఆటంకాలు జరిగితే ఆ విగ్రహాన్ని మరొకచోటికి ఏర్పాటు చేస్తామని ఆ పూర్తి బాధ్యత మా గ్రామ ప్రజలు తీసుకుంటారని ఆ విగ్రహానికి ముందు వాటర్ సంపు ట్యాంకు మరియు బస్టాండు మరియు గాంధీ విగ్రహం , మాజీ సర్పంచ్ తల్లిదండ్రుల ఫోటోల దిమ్మె,అలాగే పార్కింగ్ ఇన్ని ఒకటి తర్వాత ఒకటి ఉన్నాయని అన్నిటికీ లేని అభ్యంతరం ఈ విగ్రహానికి ఎందుకు చేస్తున్నారో తెలియదు అన్నారు అధికారులు కూడా మానవతా ద ృక్పథంతో పెద్ద మనసుతో ఆలోచించాలని మనేకుర్తి గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు దేవేంద్ర, బోయ అన్నయ్య, చాకలి గోపాల్, నరసింహప్ప, అయ్యాలి, హరిజన సౌరప్ప, గజ్జి మూకన్న, నల్లబాదు దేవేంద్ర, పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## మోదీ పాలనలోనే అభివృద్ధి

### జిల్లా కార్యదర్శి చింతా



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 18:** నరేంద్ర మోడీ పాలనలోనే దేశం గణనీయమైన అభివ ృద్ధి సాధించిందని నంద్యాల జిల్లా బిజెపి కార్యదర్శి చింత నాగేశ్వరరావు పేర్కొన్నారు . నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు అభిరుచి మధు సూచన మేరకు జిల్లా కార్యదర్శి చింత నాగేశ్వరరావు బుధవారం ఓ కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు అయిన సందరరేగా వికచిత భారత దేశపు సుపరిపాలన అమ ృతకాలం ఈ దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన అభివ ృద్ధి సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించడం జరిగింది. జాతీయ రహదారులను కేంద్ర ప్రభుత్వం శరవేగంగా అభివ ృద్ధి చేయడం జరుగుతుందని ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద దేశంలో 81 కోట్ల మందికి రాష్ట్రంలో 2.68 కోట్ల మందికి లబ్ధిదారులకు ఉచితంగా బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆపరేషన్ సింధూర ద్వారా ఎల్వోసి అంతట తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం చేయబడ్డాయని ఇది మన సైనిక శక్తికి నిదర్శనం అని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచ స్థాయి వందే భారత రైలు భారత దేశంలో 136 నడుస్తున్నాయని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు మండలం ఉపాధ్యక్షుడు బండ్లపల్లి నాగేశ్వరరావు జిల్లాసీనియర్నాయకులు మీనిగే శ్రీనివాసరెడ్డి తోపాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

కనిపించని 'ఫీజు' బోర్డులు!

## ప్రైవేట్ పాఠశాలలో ఫిజు బోర్డులు ఏర్పాటు చేయాలి.ఎస్ఎఫ్ఐ నాయకులు

### తల్లికి వందనం ప్రతి ఒక్క విద్యార్థికి వేయాలి.ఎస్ఎఫ్ఐ



**హొళగుంద. పల్లె వెలుగు జూన్ 18** మండలంలోని ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫిజు బోర్డులు ఏర్పాటు చేయాలి కానీ పాఠశాలలో ఫీజు బోర్డులు కనిపించడం లేదు అని ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లికార్జున అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు బోర్డులు ఏర్పాటు చేయాలని మండల విద్యా అధికారి సత్యనారాయణ కి వినతి పత్రం అంద జేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలు కూడా అధిక ధరలకు ప్రత్యేక ఫిజు లు కూడా వసూలు చేస్తున్నారని,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు అనుగుణంగా వసతులు కూడా ఏర్పాటు చేయించాలి అదేవిధంగా పాఠశాలల బస్సులు,ఇతర వాహనాలు కూడా సరియైన పిట్ నెస్ లేకుండా నడుపుతున్నారు.చిన్న చిన్న వాహనాల్లో విద్యార్థులు ఇబ్బంది పదేవిదంగా చిన్న వాహనాల్లో కూడా విద్యార్థులను తీసుకు రావడం జరుగుతుంది. ఇలా చిన్న వాహనాల్లో కాకుండా విద్యార్థులు సౌకర్య వంతంగా ఉండేలా చూడాలని అదేవిధంగా మండలంలోని ప్రతి ఒక్క విద్యా ర్థికి తల్లికివందనంఇవ్వాలిఅనిఅన్నారు.ఈకార్యక్రమంలోఎస్ఎఫ్ఐమండలనాయకులుసతీష్పాల్గొన్నారు

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో రాష్ట్ర మంత్రి లోకేష్ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు



**(పల్లె వెలుగు) కర్నూలు బ్యూరో** ఢిల్లీలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్తో ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సమావేశం అయ్యారు... ఈ సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మరియు సహచర టిడిపి ఎంపీలతో కలిసి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు..ఈ సందర్భంగా విద్యావ్యవస్థలో చేపట్టిన సంస్కరణలు, తీసుకురావాల్సిన మార్పులపై చర్చించడంతో పాటు జులై 5న ఏపీలో నిర్వహించే మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కి ఆహ్వానించారు.. అనంతరం ఆగస్టులో విద్యా శాఖ మంత్రుల కాంక్లేవ్ ఏర్పాటు కు ఆంధ్రప్రదేశ్ కు అవకాశం కలిపించిన మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు...

## భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ మహాసభలు





**ఆదోని పల్లె వెలుగు జూన్ 18** ఆదోని మండలం 104 బసాపురం లో భారత కమ్యూనిస్టు పార్టీ శాఖ మహాసభలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ముందుగా పార్టీ పతాకాన్ని గ్రామ శాఖ నాయకులు కరెంటు ఈరన్న ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజు ,ఆదోని ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బి.ఎల్లప్ప వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొత్తూరు గంగన్న, శేషన్న.104 బసాపురం గ్రామ శాఖ గుడిసె ఈరన్న, భీమన్న, పశువులు రామలింగ, ఆంజనేయులు, ఆనంద్, గణేష్, మునియప్ప, మల్లప్ప,నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కాన్పూర్ లో ఆవిరపేంచిన కమ్యూనిస్టు పార్టీ 99 ఏళ్లు పూర్తిచేసుకుని 100 వ సంవత్సరంలో అడుగు పెడుతున్నటువంటి సందరరేగా పార్టీ చేసిన ఉద్యమాలను త్యాగాలను బలిదానాలను గుర్తు చేసుకోవడం జరిగింది. దేశ స్వాతంత్ర పోరాటంలో అనేకమంది జైల్లలో నిర్బంధించబడి. ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని రాజ భరణాల రద్దు. బ్యాంకుల జాతీయకరణ కొరకు దున్నే వాడికి భూమి ఇవ్వాలని దేశ స్వాతంత్రానంతరం నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి 4500 మంది యువ కమ్యూనిస్టుల బలిదానాల వల్ల 10 లక్షల ఎకరాల సాగు భూములను పేద ప్రజలకు పంచిన ఘనత ఎర్రజెండాదేనని. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు విస్మరించి మతతత్వ శక్తులను ప్రోత్సహిస్తూ దేశానికి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తున్నారని మన రాష్ట్రంలో సంవత్సరం క్రితం ఏర్పడిన కూటమి ప్రభుత్వం మేము అధికారం లోకి వస్తే రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక హోదా విభజన చట్టంలోని హామీలను సాధిస్తాం అన్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అనుకూలంగా ఉంటూ మన రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని పై విషయాలన్నింటిని కూడా భారత కమ్యూనిస్టు పార్టీ ఆదోని పట్టణ మండల జిల్లా రాష్ట్ర మహాసభలో చర్చించి భవిష్యత్ కాలం వరకు రూపకల్పన చేస్తామని ఈనెల 22వ తేదీన ఆదోనిలో జరుగు పార్టీ మండల మరియు పట్టణ మహాసభలను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది.

## శ్రీశైలం మండలం తెలుగుదేశం పార్టీ పరిశీలికుడు రాము యాదవ్,టిడిపి ఇన్చార్జి యుగంధర్ రెడ్డి కూటమి నేతలతో సమావేశం

### సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తాం... రాము యాదవ్, యుగంధర్ రెడ్డి.



**పల్లె వెలుగు శ్రీశైలం...** నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం సున్నిపెంటలో తెలుగుదేశం పార్టీ శ్రీశైలం మండలం పరిశీలికుడు రాము యాదవ్, శ్రీశైల మండలం ఇన్చార్జి యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో సున్నిపెంట రెడ్ల కళ్యాణ మండపంలో ఎన్డీఏ కూటమి నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సందరరేగా మాట్లాడుతూ శ్రీశైలం మండలం అభివ ృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఓ ప్రణాళికతో ఉన్నారన్నారు,నారా లోకేష్ యువ గళం పాదయాత్రతో ఎన్నికలలో సక్సెస్ అయిందని అన్నారు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని అన్నారు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేసి తీరుతారని తెలుగుదేశం పార్టీ మండల పరిశీలికుడు రాము యాదవ్ అన్నారు యువ గళం ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తామన్నారు నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఎన్నికలలో సక్సెస్ అయింది అన్నారు శ్రీశైలం మండలంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ ద ృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్లో విద్యా కిట్లను పంపిణీ కార్యక్రమం :



**శిరివెళ్ళ:-** పల్లె వెలుగు.స్థానిక మండల పరిధిలో- బుధవారం నాడు భూమా అఖిల ప్రియ గారి ఆధ్వర్యంలో ఈరోజు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అందజేసిన స్కూల్ బ్యాగులు స్కూల్ యూనిఫామ్. పుస్తకాలు బెల్టులో షూస్ స్కూల్ పిల్లలకు పంపిణీ చేశారు

**శిరివెళ్ళ గ్రామంలోని** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు భూమా కుటుంబ అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ప్రిన్సిపల్ గోవిందరాజులు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఇచ్చే ఉచిత యూనిఫామ్ బుక్స్. షూ.బెల్ట్. అన్ని దాదాపు 15000 విలువ కలిగినవి ఉచితంగా ఇవ్వడమే కాకుండా మంచి మధ్యాహ్న భోజనం వసతి మంచి ఉపాధ్యాయులు వచ్చారని కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం పరుచుకోవాలని కోరారు అంతేకాక ప్రతి విద్యార్థి ఉన్నతమైన చదువులు సాధించి సమాజంలో మంచి స్థానం సంపాదించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.( రైస్ మిల్అనీస్ ఖాన్) సిద్ధిక్ యునుస్ రఫీ హరూన్ గిల్లి రఫీ ఫారుక్ ఖుదుస్ తదితరులు పాల్గొన్నారు

## క్రిస్టల్ ఫర్నిటెక్ షాప్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పద్మావతి నగర్ లో గల శ్రీ క ృష? మందిరం వద్ద క్రిస్టల్ ఫర్నిటెక్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ఎక్కడ తగ్గకుండా అత్యాధునిక ఫర్నిచర్ పరికరాలతో నంద్యాల ప్రజలకు నాణ్యమైన ఫర్నిచర్ అందుబాటులోకి తీసుకురావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. నంద్యాల ప్రజలు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుతూ నిర్వాహకులు షేక్ షబ్బీర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.



## వచ్చే నెల 5 జరిగేజాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి సీనియర్ సివిల్ జడ్జి: ఎస్ శైలజ

**ఆళ్లగడ్డ ప్రతినిధిజూన్ 18 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జూలై 5న జరగనున్న జాతీయలోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జ్ శైలజ విజ్ఞప్తి చేశారు. బుధవారం కోర్టు కార్యాలయంలో న్యాయవాదులు, పోలీస్ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఐదవ అదనపు జిల్లా జడ్జి ఆదేశాల మేరకు కోర్టులో పెండింగ్లో ఉన్న సివిల్ క్రిమినల్ కేసులను రాజీమార్గాల ద్వారా పరిష్కరించుకునేందుకు మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జూనియర్ సివిల్ జడ్జి భాస్కర్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు కేసుల పరిష్కారంలో కచ్చిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి కే ప్రమోద్ ఏపిపి లు బి శివ ప్రసాద్ రావు, ఎం సుబ్బయ్య సిఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హాస్టల్లను తనిఖీ చేసిన స్పెషలాఫీసర్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 18** బండి ఆత్మకూరు స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్ బుధవారం రాత్రి పలు హాస్టల్ లను తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఆదేశాల మేరకు మండే ఆత్మకూరులోని కస్తూరిబా బీసీ హాస్టల్ మోడల్ స్కూల్ లను ఆయన సందర్శించి తనిఖీ చేశారు. బీసీ హాస్టల్లో పై ఫ్లోర్ కింద బండ చప్పట సరిగా లేదని గుర్తించారు. ఆదర్శ పాఠశాలలో మరుగుదొడ్లు సరిగా లేవని గుర్తించడం జరిగింది. కస్తూరిబా పాఠశాలలో సౌకర్యాలు సరిగా ఉండటం పట్ల స్పెషలాఫీసర్ సంత ృప్తి వ్యక్తం చేశారు.

## మండలంలో మోస్తారు వర్షం



**కొత్తపల్లి- పల్లె వెలుగు:** మండలంలో బుధవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఎం.లింగాపురం, బావాపురం, వీరాపురం, బండినాయినిపాలెం, గువ్వలకుంట్ల గ్రామాలతోపాటు కొత్తపల్లి మండల కేంద్రంలో మోస్తారు వర్షం కురిసింది. ఈ చిన్నపాటి వర్షానికే కొత్తపల్లి నుంచి గువ్వలకుంట్లకు వెల్లే రహదారిలో నీరునిలిచి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ప్రదాన రహదారికి ఇరువైపు కాల్వలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# రాయలసీమ వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలు పాటించని కార్పొరేట్,ప్రైవేట్ సంస్థలపై చర్యలు తీసుకోవాలి

### విద్యార్థి యువజన సంఘాల డిమాండ్
### ఆర్జెడి శ్యాముల్ గారికివినతిపత్రం అందజేత

ప్రొద్దుటూరు పల్లె వెలుగు జూన్ 18 రాయలసీమ వ్యాప్తంగా పాఠశాల ల ఆర్ జె డి విద్యాశాఖ అధికారులు పరిధిలోని కార్పొరేట్ ప్రవేట్ పాఠశాల ల పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ నిబంధనలను పాటించని పాఠశాలను తనిఖీ చేయాలని ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య( %జూంఎట% )రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కత్తి, టిఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరాజ్,ఎన్ డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ ల ఆధ్వర్యంలో ప్రాంతీయ సంయుక్త ఉన్నత విద్యాశాఖ అధికారులు అయినా శ్యాముల్ గారికి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ రాయలసీమ వ్యాప్తంగా కేశవరెడ్డి,భాష్యం చైతన్య,నారాయణ వంటి స్కూల్స్ ఎటువంటి నిబంధనలు పాటించకుండా ఇష్టా రాజ్యంగా పుస్తకాలు యూనిఫామ్ అడ్మిషన్లు ఫీజు అంటూ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయడం జరుగుతోంది అడ్మిషన్ డొనేషన్ పేరుతో 3500 నుండి పదివేల రూపాయలు రాబటడం జరుగుతోంది అలాగే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సిలబస్ చెప్పాలని ప్రభుత్వ పాఠ్యాంశాలను బోధించాలని చెబుతున్న లెక్కచేయకుండా కరికులం పేరుతో విపరితమైన ఫీజుల దోపిడికి గురి చేయడం జరుగుతోంది హాస్టల్స్ సదుపాయాలు ఉన్నాయ్ అంటూ వివిధ ఫీజులు రాబట్టడము ఎటువంటి కనీస సదుపాయాలు ఇవ్వకుండా అర్ధాకలితో విద్యార్థుల నడ్డి విరుస్తున్న విద్యార్థులు తల్లిదండ్రులు కట్టే ఫీజులకు లెక్క చూపకుండా వారికి కనీస ఆహారము ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన విషయం కర్నూల్ కడప తిరుపతి అనంతపురం జిల్లాలలో ఎక్కువగా హాస్టల్లో ఏర్పాటు చేయడం జరుగుతోంది వీటి పైన కూడా ఒక నిఘా ఉంచాలని జీవో నెంబర్ 1, 42, 21 లను ఇంప్లిమెంట్ చేయాలని ఫ్రీ సీట్ల విషయంలో జిల్లాల డీఈవోలు డిప్యూటీడీఈవోలు ఎంఈవోలు ప్రచారం చేయడంలో పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం వహించారని అటువంటి అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని అలాగే ప్రైవేట్ విద్యాసంస్థల పట్ల కొమ్ముకాస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులపై మండల విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఒకటవ తరగతి విద్యార్థులకు తల్లికి వందనం పథకం ఇంప్లిమెంట్కు విద్యాశాఖ అధికారులు చొరవ చూపాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన నాయకులు పిఎస్వైఎఫ్ జిల్లా కన్వీనర్ బయన్న, టిఆర్ఎస్ ఫ్ నాయకులు ప్రవీణ్,కన్నా,ఎన్డీఎస్ఎఫ్ నాయకుడు నాయుడు, చంద్ర తదితరులు పాల్గొన్నారు



## గౌరవనీయులు పెద్దలు సీనియర్ రాజకీయ నాయకులు గంగుల ప్రభాకర్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

### ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం.



శిరివెళ్ళ : పల్లె వెలుగు – గౌరవనీయులు మాజీ ఎమ్మెల్సీ సీనియర్ రాజకీయ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు ఉమ్మడి జిల్లా పరిశీలములు ఆళ్లగడ్డ ముద్దుబిడ్డ గంగుల ప్రభాకర్ రెడ్డి కి శిరివెళ్ళ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ వసీం మాట్లాడుతూ గంగుల ప్రభాకర్ రెడ్డి మరిన్ని అత్యున్నత పదవులు అలంకరించి ప్రజాసేవకు అంకితం కావాలని ఆయురారోగ్యాలతో పాటు అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో అఖండ రాజయోగంతో ఇటువంటి పుట్టిన రోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా ప్రార్థిస్తున్నట్లు ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం మరియు ఆయన తండ్రి మాజీ జడ్పిటిసి సభ్యులు నాయక్ నజీర్ తెలియజేశారు.

# శ్రీశైలం దేవస్థానం అధికారులతో ఈవో శ్రీనివాసరావు సమీక్ష సమావేశం





పల్లె వెలుగు శ్రీశైలం నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో ఈరోజు పరిపాలన భవనంలో ఈవో శ్రీనివాసరావు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు భక్తులకు మెరుగైన సేవలందించేందుకు తీసుకోవలసిన ఆయా చర్యలపై చర్చించేందుకు ఈవో శ్రీనివాసరావు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ క్యూలైన్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు, నడవలేని వారు దివ్యాంగుల సౌకర్యార్థం కోసం విరాళాల కేంద్రం వద్ద మరిన్ని చక్రాల కుర్చీ లను మరిన్ని అందుబాటులో ఉంచాలన్నారు దర్శనానికి చక్రాల కుర్చీ ఏర్పాట్లను పొందాలనుకునేవారు ఆన్లైన్ కూడా రిజిస్టర్ చేసుకునే విధంగా తగిన చర్యలు చేపట్టాలని ఐటి విభాగానికి ఆదేశించారు. క్యూలైన్స్ నందు బేబీ ఫీడింగ్ సెంటర్లను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు క్యూ క్యూ కాంప్లెక్స్ లో వేచి ఉన్న భక్తులకు నిరంతరం మంచి నీటిని అల్పాహారం అందిస్తుండాలన్నారు క్యూ కాంప్లెక్స్, క్యూ లైన్ ల వద్ద తగిన స్థాయిలో శివసేవకులను సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు అత్యవసర సమయంలో వినియోగించుకునేందుకు ఏర్పాటుచేసిన అత్యవసర గేటు సజావుగా పనిచే విధంగా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలన్నారు అన్న ప్రసాదన వితరణలో కూడా నిర్దిష్టమైన పద్ధతిలో ఉండాలన్నారు

అన్న ప్రసాదలాలోని వంటకాలన్నీ రుచికరంగా ఉండేటట్టు అధికారులు జాగ్రత్త వహించాలన్నారు అన్న ప్రసాద వితరణకు సంబంధించిన సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించాలన్నారు అన్న ప్రసాద వితరణలో కూడ శివసేవకులను వినియోగించుకోవాలన్నారు సిబ్బంది అందరూ భక్తులతో మర్యాదగా మెలగాలని ఈవో శ్రీనివాసరావు తెలిపారు....

## అన్నదాత సుఖీభవ పథకాన్ని జూన్ నెల ఆఖరి వరకు పొగడిగించాలి

**-కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలి**
**-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్**
**-జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న**




నంద్యాల ప్రతినిధి. జూన్ 17 . (పల్లె వెలుగు ):అన్నదాత సుఖీభవ పథకాన్ని వ్యవసాయ అధికారులు తహసిల్దార్లు ధ్రువీకరించాల్సి ఉన్నది విఏఏ ల ఏవోల స్థాయిలో పూర్తి అయినది తహసిల్దార్ల లాగిన్ల పరిశీలనలో వేలాదిమంది రైతుల పేర్లు గల్లంత కావడం జరుగుతున్నది. వీటిలో ఎక్కువగా ఆధార్ నమోదు కావడం పేర్లలో తప్పుగా అచ్చు పడడం వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న అన్నారు.జాబితాలో పెండింగ్లో ఉన్న బయోమెట్రిక్ ద్వారా రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అందించవచ్చు అర్హులైన రైతులకు ఈ- కేవైసీ నమోదు కొనుటకు ప్రభుత్వం ఈనెల 20వ తేదీలోపు నమోదు చేసుకోవాలని ఆంక్షలు విధించడం సరి అయినది కాదు వందల సంఖ్యలో రైతులందరూ ఒకేసారి నమోదు ప్రక్రియ కొరకు వెళ్లడంతో మండల కేంద్రాలలో సర్వర్లు ఆగిపోవడం జరుగుతున్నది కావున రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకాన్ని కొనసాగించేందుకు గ్రామ మండల స్థాయిలో వ్యవసాయ అధికారులు అందరూ సహకరించి ఈనెల 30 వరకు కొనసాగించవలసిందిగా ప్రభుత్వం డిమాండ్ చేశారు.

# తల్లికి వందనం అమలుతో వైసిపి నేతలకు నిద్ర పట్టడం లేదు





**కూటమి ప్రభుత్వంపై వైసీపీ దుష్ప్రచారం**
**కూటమి ప్రభుత్వం 67లక్షల బిడ్డలకు ఇచ్చింది**
**2029 ఎన్నికల్లో జగన్ కు జీరో సీట్లు**
**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 18 ఉనికి కోసం ప్రజలను మభ్యపెట్టే విధంగా వ్యవహరిస్తున్న మాజీ సీఎం జగన్ కు 2029 ఎన్నికల్లో జగన్ కు ఒక్క సీటు కూడా రాదని, తల్లికి వందనం అమలుతో వైసిపి నేతులకు నిద్ర పట్టడం లేదని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కళ్యాణ మండపంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ల చిత్రపటాలకు పాలభిషకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ అమ్మ ఒడి కేవలం ఒక బిడ్డకు ఇస్తే, కూటమి ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉన్న అంతమంది బిడ్డలకు రాష్ట్రంలో దాదాపు 67 లక్షల మంది తల్లుల ఖాతాలో రూ.13 వేల రూపాయలు జమ చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. వైసీపీ పాలనలో విద్యా వ్యవస్థను నాశనం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తుంటే వైసిపి నేతులకు నిద్ర పట్టడం లేదన్నారు. బిడ్డల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం మంచి నిర?యాలతో ముందుకు పోతుంటే, వైసిపి కేవలం తప్పుడు ప్రచారం చేసుకుని ఉనికి కాపాడుకుంటుందన్నారు.

గతంలో వైసిపి అమ్మ ఒడి రూ 13 వేలు వేసిన సమయంలో 2 వేలు ఎవరి జేబులో పోయాయని ప్రశ్నించారు. పాఠశాలల అభివృద్ధి కొరకు ప్రభుత్వం 15వేలలో 2 వేల రూపాయలు కేటాయిస్తే దాన్ని వైసిపి తప్పుడు ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. వైసీపీ చెడు ప్రచారం చేస్తున్న దాన్ని కూటమి నాయకులు తిప్పి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆడబిడ్డ నిధి, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాలు వరుసగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కూటమి నేతలు పాల్గొన్నారు.

# మతి కోల్పోయిన వైసీపీ నాయకులు

**11 సీట్లు వచ్చిన తరువాత వైసీపీ నాయకులకి మతి భ్రమించింది**
**ఇచ్చిన హామీలు నెరవేర్చని జగన్ అంటూ పుస్తకాల ఆవిష్కరించండి**



నందవరం పల్లె వెలుగు జూన్ 18 వైసీపీ ప్రభుత్వంలో జగన్ ఇచ్చిన మాట చెప్పారు వృద్ధులకు వితంతువులకు ప్రతి సంవత్సరం 250 రూపాయలు పెంచుకుంటూ పోతానంటూ ఒక సంవత్సరం మాత్రమే పింఛన్ పెంచడం జరిగింది ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి అని ఆరోజు జగన్ హామీ ఇచ్చి ఒకరికి మాత్రమే అమ్మబడి ఇవ్వడం జరిగింది ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో హామీలను ఇచ్చి మాట నిలబట్టుకోలేని వ్యక్తి జగన్ ప్రజలను వెన్నుపోటు గొడవడం జరిగింది1 చంద్రబాబు నాయుడు తెలుగుదేశం ప్రభుత్వం లో సంవత్సరంలోపే 80 శాతం హామీలను నెరవేర్చిన గనక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది మొదటిది నార లోకేష్ ఇచ్చినటువంటి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు డీఎస్సీని నిర్వహించడం జరిగింది రెండవది దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది మూడవది తల్లికి వందనం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చిన ఘనత తెలుగుదేశం ఓటమి ప్రభుత్వము భారతదేశంలోనే ఇలాంటి పథకాన్ని అమలు చేసిన ప్రభుత్వం లేదు నాలుగవది వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రమంతా గుంతల మయం కోట ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని చోట్ల గుంతలు పూర్చడం జరిగింది ఐదవది ప్రతి గ్రామాల్లో పట్టణాల్లో సీసీ రోడ్లు కాలువలు ఏర్పాటు చేయడం జరిగింది త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తర్వాత రైతు భరోసాల ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా సంవత్సర కాలంలోనే హామీలను నెరవేర్చిన ఘనత కూటం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఎన్ని చేసినా చంద్రబాబు వెన్నుపోటుదారుడా ఇచ్చిన హామీల్లో కటింగులు చేసిన జగన్ వెన్నుపోటుదారుడా ప్రజల గమనించే 11 సీట్లకు పరిమితం చేశారు ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జి కాసిం వలి, రామకృషా?రెడ్డి, కన్వీనర్ చిన్న రాముడు, సోమన్న, కిషోర్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి ఆ పని చేస్తేనే నామినేషన్లు వేయనిస్తాం: కవిత

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న కవిత**
**బీసీ రిజర్వేషన్లకు రేవంత్ అనుమతి తీసుకురావాలని డిమాండ్**
**మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలని సూచన**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బీసీ రిజర్వేషన్ల అంశం కొలిక్కి రాకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని ఆమె హెచ్చరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని, లేనిపక్షంలో ఎన్నికలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లకు అనుమతి తీసుకువస్తేనే నామినేషన్లు వేయనిస్తాం. లేదంటే ప్రతి వార్డులో వందల సంఖ్యలో నామినేషన్లు వేసి ఎన్నికల ప్రక్రియను నిలుపుదల చేస్తాం" అని కవిత అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీ, మండలిలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపామని, పార్లమెంటులో ఈ బిల్లును కేంద్రం ఆమోదించకపోతే దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆమె తెలిపారు. "జులై రెండో వారం వరకు కేంద్రానికి గడువు ఇస్తున్నాం. ఆలోపు అనుమతి రాకపోతే జులై 17 నుంచి రైలు రోకోలు నిర్వహిస్తాం" అని కవిత హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు, బొల్లాపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే అడ్డుకోవాలని కవిత డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టుల వల్ల తెలంగాణ ప్రయోజనాలకు నష్టం వాటిల్లుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "ఆపరేషన్ కగార్" పైన కూడా ఎమ్మెల్సీ కవిత స్పందించారు. ఈ ఆపరేషన్‌ను తక్షణమే నిలిపివేసి, మావోయిస్టులతో శాంతియుత చర్చలు జరపాలని ఆమె కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ఎన్‌కౌంటర్లు అమానవీయ చర్యలని, ఈ ఆపరేషన్‌ను తమ పార్టీతో పాటు తెలంగాణ ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు మొదటి నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని కవిత పేర్కొన్నారు. మావోయిస్టు సమస్యకు చర్చలే పరిష్కారమని ఆమె అభిప్రాయపడ్డారు.



# రామాలయానికి పూజా సామాగ్రి అందజేత

భూపాలపల్లి జూన్ 18 పల్లె వెలుగు ప్రతినిధి: గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం స్వామివారికి ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజ నిర్వహించారు గణపురం మండల కేంద్రంలోని సోమేశ్వర మెడికల్ స్టోర్స్ నిర్వాహకులు పబ్బ.వర్షిని రాకేష్ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.పూజ అనంతరం రాకేష్- వర్షినిదంపతులు3.000 రూపాయలతో నిత్య ధూప దీప సంబంధించిన పూజా సామాగ్రిని ఆలయ అర్చకులు కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన గౌడ్ కమిటీ సభ్యులు బండారు శంకర్,మూల శ్రీనివాస్ గౌడ్,బాటిక స్వామి,మాదాసు అర్జున్,మాదాసు మొగిలి,బూర రాజగోపాల్,పాండవుల భద్రయ్య,దయ్యాల భద్రయ్య,ఉయ్యాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# నారాయణ విద్యాసంస్థలందు ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం




**నంద్యాల ప్రతినిధి. జూన్ 17 . పల్లె వెలుగు** ):నంద్యాలలోని స్థానిక సాయిబాబా నగర్ లో వున్న నారాయణ విద్యాసంస్థలందు ఘనంగా యోగాంధ్ర దినోత్సవ వేడుకలు అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం సందర్భంగా అఖిలభారత వాణిజ్య మరియు పరిశ్రమల వేదిక ఆధ్వర్యంలో నారాయణ విద్యాసంస్థలందు యోగానంద కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నూర్ భాష సంఘం మాజీ చైర్మన్ డాక్టర్ బాబన్.రెడ్ క్రాష్ సొసైటీ డైరెక్టర్ దస్తగిరి.బీజేపీ మేడ మురళీధర్. టీడీపీ నాయకులు లాయర్ రామచంద్రరావు ఆర్టీసీ డి ఏమ్ రజియా సుల్తానా యువ నాయకులు రాజా హుస్సేన్.చల్లా రమేష్.బద్రి శెట్టి రవికుమార్, ఇమ్మడి వెంకటరామక ృష?డు మరియు కూటమి సభ్యులు పాల్గొన్నారు కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ యోగా అవసరాన్ని ప్రాముఖ్యతను విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలియజేశారు యోగా అనగా ఆధ్యాత్మిక వ్యాయామ సాధన అంతేకాకుండా యోగా అంటే శ్వాస మీద ధ్రాశాని భక్తులు సూచించారు యోగా అనేది నిండు నూరేళ్ల పాటు అనరాగ్యాలను దూరం చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరిచేది మానసిక శారీరక రుగ్మతులను దూరం చేసి ప్రశాంతంగా ఉంచినది అని వక్తలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల ఏజీఎం ప్రశాంత్. క్లస్టర్ ప్రిన్సిపాల్ సునీత. ఆర్ఐ చంద్రమౌళి. ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రైతుల ఆత్మగౌరవాన్ని కాలరాసిన కూటమి ప్రభుత్వం

## రైతు భరోసా కేంద్రాల నిర్వీర్యత, కౌలు రైతుల పట్ల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శ వైయస్సార్ నాయకులు

**నందవరం పల్లె వెలుగు జూన్ 18** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎంపీ బుట్టా రేణుక ఆదేశాల మేరకు నందవరం మండల పార్టీ అధ్యక్షులు జే.శివారెడ్డి నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీ విరూపాక్షి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర రైతాంగానికి గుండె చప్పుడిలా ఉన్న వ్యవసాయ రంగాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని తీవ్రంగా విమర్శించారు. వారు మాట్లాడుతూ, గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మార్గదర్శకత్వంలో రైతులను కిందస్త స్థాయిలో ఆదుకునేందుకు విశేష కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా 10,641 రైతు భరోసా కేంద్రాలను (%=దీఖం%) ఏర్పాటు చేసి, రైతులకు ఎరువులు, విత్తనాలు, రైతు రిజిస్టర్ల ఆధారంగా అవసరమైన సేవలు, నిపుణుల సలహాలు, మార్కెట్ ధరల సమాచారం వంటి అన్ని వ్యవసాయ సంబంధిత సేవలను తమ గ్రామాల్లోనే అందించేలా ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు తొలిసారిగా సురక్షితమైన వ్యవసాయ వాతావరణం కల్పించామని గుర్తుచేశారు. అయితే ఇప్పుడు అధికారంలో ఉన్న టీడీపీ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఆ రైతు భరోసా కేంద్రాలను సగానికి పైగా నిర్వీర్యం చేసి, సేవల సరఫరా నిలిపివేసిన దుస్థితిని విరూపాక్షి రెడ్డి తీవ్రంగా ఖండించారు. "గ్రామ స్థాయిలో రైతులకు అందుబాటులో ఉన్న సేవల్ని మళ్లీ మండల కార్యాలయాల చుట్టూ తిరిగేలా చేసిన తీరు దారుణం. ఇది రైతుల గౌరవాన్ని దెబ్బతీయడమే కాదు, వారి భవిష్యత్‌ను అంధకారంలో నెట్టే చర్య," అని వ్యాఖ్యానించారు. కౌలు రైతుల పరిస్థితి మరింత విషమంగా మారిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో సుమారు 22 లక్షల మంది కౌలు రైతులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఇప్పటివరకు వారికి గుర్తింపు కార్డులు జారీ చేయకపోవడాన్ని ఆయన తీవ్రంగా విరుచుకుపడ్డారు. "గతంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతుల హక్కులను గుర్తించి, వారికీ డిజిటల్ విధానంలో గుర్తింపు కార్డులు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ ప్రక్రియను నిలిపివేసి, కౌలు రైతులను అధికారికంగా అనర్హులుగా మార్చేస్తోంది. ఇది వ్యవసాయ వ్యవస్థను దెబ్బతీసే నిర?యంగా మారుతోంది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదనంగా, కౌలు రైతులకు నష్టపరిహారం, రైతుబంధు తరహాలో భరోసా నిధులు, రుణ మాఫీ వంటి అంశాల్లో ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, రాయితీ ధరలకు విత్తనాలు, ఎరువులు అందజేయాలని, రైతు భరోసా కేంద్రాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అంతేకాక, 2024 ఎన్నికల సమయంలో టీడీపీ ఇచ్చిన హామీలన్నీ మరిచిపోయిన ఈ ప్రభుత్వం, ఏడాదిలోపు రైతు సంక్షేమంపై ఏ చారిత్రాత్మక నిర?యమూ తీసుకోలేదని మండిపడ్డారు. "కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా రైతుల మేలు కొరకు ఒక్క కొత్త పథకం ప్రకటించకుండా, గత హయాంలో ఏర్పాటైన వ్యవస్థలను నిర్వీర్యం చేయడమే పని అయిందంటే, ఇది ప్రజాస్వామ్యానికి చేటు, రైతుల జీవితాలకు ముప్పు" అని విరూపాక్షి రెడ్డి స్పష్టం చేశారు. ఈ రాష్ట్రానికి పునర్వైభవం రావాలంటే, రైతు జీవనోపాధి బలపడాలంటే, మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనకు రావాల్సిన అవసరం ఎంతయినా ఉందని పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏ క్షణమైనా రైతు పక్షాన నిలబడి పోరాడుతుందన్నారు. ఈకార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే.శివారెడ్డి గౌడ్ ,రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్.లక్ష్మీకాంత్ రెడ్డి ,నందవరం మండల జెట్పిటీసీ నిఖిల్ చక్రవర్తి,నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షులు చాంద్ భాష,మండల ప్రధాన కార్యదర్శి పేట శ్రీనివాస్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు కె.ఆర్.రామకోటేశ్వర్ రెడ్డి ,ఈశ్వర్ రెడ్డి,వెంకట్రామి రెడ్డి,గురుజాల జాన్,పల్లె శంకర్ రెడ్డి,శివన్న, నరసరాజు,కోతి ఈరన్న,సుధాకర్, నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# తల్లికి వందనం పథకం చారిత్రాత్మక సంచలనాత్మక నిర్ణయం





## తల్లికి వందనం పథకం కి సంబందించిన చిత్ర పటాలను విడుదల చేసిన ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి సూపర్ సిక్స్ పథకాలు అమలు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది రాష్ట ఆర్థిక లోటు ఉన్న ఇలాంటి పథకాలు అమలు చేయడం లో తెలుగుదేశం పార్టీ దమ్ము కనిపించింది -విజయలక్ష్మి ప్రతీ పాఠశాల కు తల్లికి వందనం సంబందించిన చిత్ర పటం ని అందజేసిన విజయలక్ష్మి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 18** ఎమ్మిగనూరు నియోజకవర్గం లో తల్లికి వందనం పథకం పొందిన ప్రతి తల్లికి పాదాబి వందనం అని తెలుగుదేశం పార్టీ నాయకురాలు విజయలక్ష్మి తెలిపారు.తల్లికి వందనం పోస్టర్ గల చిత్ర పటాలను ఎమ్మెల్యే జయనాగేశ్వరెడ్డి చేతులమీదుగా ఓపెన్ చేసి ఎమ్మెల్యే జయనగేశ్వరెడ్డి ఆదేశాల మేరకు ప్రతీ పాఠశాలలో తల్లికి వందనం పై అవేరేన్స్ చేస్తాం అని విజయలక్ష్మి తెలిపారు. ఈ పథకం రాష్ట్రము లో ముఖ్యం గా ఎమ్మిగనూరు నియోజకవర్గం 99% విద్యార్థులకు ఎలాంటి సాంకేతిక కారణాలు లేకుండా అందించిన ఘనత మా ఎమ్మెల్యే జయనగేశ్వరెడ్డి ది అని విజయలక్ష్మి తెలిపారు. కూటమి ప్రభుత్వం యొక్క ఈ సంచలనాత్మక నిర?యం తో ఇతర రాష్ట్రలకు ఆదర్శం గా ఆంధ్రప్రదేశ్ నిలిచింది అని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక లోటు ఉన్న ఇచ్చిన మాట కోసం విద్యార్థుల భవిష్యత్ కోసం ఈ పథకం అమలుచేసిన మా మఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు కి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. చదువుకున్న విద్యార్థుల పట్ల గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం పథకాలకు షరతులు పెట్టి విద్యార్థుల భవిష్యత్ ను అంధకారంలో పడేసారు అని తెలిపారు.ఇప్పుడు లబ్ది పొందిన విద్యార్థుల తల్లిదండ్రులు కళ్ళలో ఆనందం చూసి వైసీపీ మింగుడు పారడం లేదని విజయలక్ష్మి తెలిపారు.కూటమి ప్రభుత్వం ఎంత మంది ఉంటే అంత మందికి తల్లికివందనం ఇవ్వడం సంచలనాత్మక నిర?యం అని విజయలక్ష్మి తెలిపారు. ప్రతి పాఠశాల తిరిగి తల్లికి వందనం మీద అవేరేన్స్ చేశారు. ప్రతీ పాఠశాల కు తల్లికి వందనం పోస్టర్ గల చిత్రపటానికి అందజేశారు. ఉపాధ్యాయులు తో మాట్లాడి ఏవైనా సమస్యలు ఉంటే మా ఎమ్మెల్యే ధ్రుష్టి కి తీసుకోని వెళ్తా అని తెలిపారు.విద్యార్థులతో ముచ్చటించి ప్రభుత్వం అడ్వాన్స్ గా వచ్చిన పుస్తకాలు బ్యాగులు పిల్లలకు పంపిణి చేసి పిల్లలు మంచి చదువులు చదివి ఉన్నంత స్థాయికి ఎదగాలని యెమ్మిగనూరు కి మంచి పేరు తేవాలని కోరారు.కార్యక్రమం లో టీడీపీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.




# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్



**భూపాలపల్లి జూన్ 18 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని బండి రాణి గోపి దంపతుల కూతురు సహస్ర నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీర్వదించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు దూడపాక శంకర్,విడిదినేనీ అశోక్,రేపాక రాజేందర్,ఎండి చోట మియా,మోటపోతుల శివశంకర్, చందర్ గౌడ్,ఒద్దుల అశోక్ రెడ్డి, మేడిపల్లి రాజు,పెండ్యాల వెంకటేష్,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ పంటకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్...



**భూపాలపల్లి జూన్ 18 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలంలోని గణప సముద్రం సరస్సు నుండి ఖరీఫ్ పంటకు ఇరిగేషన్ అధికారులతో కలిసి నీటిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతుల పొలాలకు నీరు వెళ్లేందుకు కాలువల్లో సిల్ట్ తీయించాము.రైతులు ముందస్తుగా వరి నాళ్లు పోసుకొని వరి పంటలను వేసుకోవాలని సూచించారు. అలాగే రైతులు భూసారం పెరిగేందుకు పచ్చిరొట్ట ఎరువులను వినియోగించు కోవాలని అనవసరంగా యూరియా అధిక మొత్తంలో వాడకూడదని అవసరాన్ని బట్టి మాత్రమే వాడాలని పశువుల ఎరువు వినియోగించాలని సూచించారు. నీటిని ముందస్తుగా విడుదల చేయడంతో గణపురం రైతులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు.



**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 18 ( పల్లె వెలుగు న్యూస్)** ప్రమాదవస్తు మ ృతి చెందిన ఏటూరునాగారం మండలం ముళ్లకట్ట రాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం పాపారావు సతీమణి కాంత మ ృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు( లక్ష్మణ్ బాబు) ఆదేశాల మేరకు ఈరోజు ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రిలో శోకసముద్రంలో మునిగిపోయిన మ ృతురాలి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది . వారి కుటుంబ సభ్యులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాకుల మర్రి ప్రదీప్ రావు , తుమ్మ మల్లారెడ్డి , వాలి బాబా , కాకులమర్రి భాస్కర్ రావు , తాడూరి రఘు, మెరుగు వెంకటేశ్వర్లు, షఫీ, వావిలాల ముత్తయ్య, పర్వతాల ఎల్లయ్య, ఎర్రల్ల సారయ్య, దేపక శ్రీరాము, వావిలాల రామ్ నరసయ్య, వావిలాల కిషోర్, కటుకూరి రాఖీ,రత్నంనరసింగరావు,బాసాని శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# స్టార్‌లింక్‌కు భారత్ లైసెన్స్.. కేంద్రమంత్రితో స్పేస్‌ఎక్స్ ప్రెసిడెంట్ కీలక సమావేశం

భారత్‌లో శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలను అందించేందుకు ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థకు చెందిన స్టార్‌లింక్‌కు లైసెన్స్ మంజూరు కావడంపై ఆ సంస్థ హర్షం వ్యక్తం చేసింది. కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా బుధవారం స్పేస్‌ఎక్స్ ప్రెసిడెంట్ అండ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ) గ్విన్నే షాట్‌వెల్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీ ఫలవంతంగా జరిగిందని, భారత్‌లో స్టార్‌లింక్‌కు లైసెన్స్ ఇవ్వడాన్ని షాట్‌వెల్ ప్రశంసించారని మంత్రి తెలిపారు. ఈ సమావేశం గురించి కేంద్ర మంత్రి సింధియా 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, "భారతదేశంలో కనెక్టివిటీ రంగంలో తదుపరి దశకు సంబంధించి స్పేస్‌ఎక్స్ ప్రెసిడెంట్ అండ్ సీఓఓ గ్విన్నే షాట్‌వెల్‌తో ఫలవంతమైన సమావేశం జరిగింది. డిజిటల్ ఇండియా యొక్క అపారమైన ఆకాంక్షలకు ఊతమివ్వడానికి, దేశంలోని ప్రతి పౌరుడికి సాధికారత కల్పించడానికి శాటిలైట్ కమ్యూనికేషన్లలో సహకార అవకాశాలపై లోతుగా చర్చించాం" అని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం డిజిటల్ విప్లవంలో దూసుకుపోతోందని, ఈ తరుణంలో శాటిలైట్ సాంకేతికతలు కేవలం సంబంధితమైనవి మాత్రమే కాకుండా, పరివర్తనాత్మకమైనవని సింధియా అభిప్రాయపడ్డారు. స్టార్‌లింక్‌కు లైసెన్స్ మంజూరు చేయడం ఈ ప్రయాణంలో గొప్ప ప్రారంభమని షాట్‌వెల్ అన్నట్లు మంత్రి తెలిపారు.

# ఉలిక్కి పడిన వెలిశాల..

**- మారెడుమిల్లి అటవీ ప్రాంతంలో ఎన్ కౌంటర్..**
**- నేలకొరిగిన మావోయిస్టు నేత గాజర్ల రవి..**
**- శోకసంద్రంలో మునిగిన కుటుంబసభ్యులు, బంధుమిత్రులు..**

**భూపాలపల్లి జూన్ 18 పల్లె వెలుగు ప్రతినిధి :** జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ బీజాలు నాటిన వెలిశాల నేడు శోకసంద్రంలో మునిగింది. పెత్తందార్ల వ్యవస్థకు వ్యతిరేకంగా, తాడిత, పీడిత, బలహీన వర్గాల కోసం పోరుబాట ఎంచుకున్న ఆ గ్రామ ముద్దుబిడ్డ, అజ్ఞాత వైపు అడుగులు వేసి ఏనాడు వెనుదిరిగి చూడలేదు. పోరుబాటలోనే అంచెలంచెలుగా ఎదిగి, చివరికి అల్లూరి సీతారామరాజు జిల్లా మారెడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో నేలకొరిగాడు. మావోయిస్టు అగ్ర నేత గాజర్ల రవి అలియాస్ గణేశ్.. గాజర్ల రవి మ ృతి చెందాడన్న విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న కుటుంబసభ్యులు, బంధుమిత్రులు శోకసంద్రంలో మునిగారు.. 'ఆపరేషన్ కగార్' మావోయిస్టులకు శాపంలా మారింది. వరుస ఎన్‌కౌంటర్లతో అరణ్య రోదనలు మిన్నంటుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇవాళ తెల్లవారుజామున అల్లూరి సీతారామరాజు జిల్లాలో భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. మారెడుమిల్లి అటవీ ప్రాంతంలోని కొయ్యలగూడెం సమీపంలో మావోయిస్టు అగ్ర నేతలు సంచరిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు అల్లూరి జిల్లా పోలీసులు, గ్రేహౌండ్స్ సిబ్బందితో కలిసి మంగళవారం రాత్రి నుంచి కూంబింగ్ ఆపరేషన్ చేపడుతున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ ఉదయం వారికి మావోయిస్టులు ఎదురుపడగా.. ఇరువర్గాల మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెలిశాల కు చెందిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ తో పాటు మావోయిస్టు జోనల్ కమిటీ సభ్యురాలు, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ మెంబర్ అరుణ తీవ్రమైన బుల్లెట్ గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అదేవిధంగా మరో దళ సభ్యుడు కూడా మ ృతి చెందినట్లుగా తెలుస్తోంది. అయితే, ఎన్‌కౌంటర్ జరిగిన స్థలంలో మూడు %ూఖ%-47 రైఫిళ్లతో పాటు భారీగా మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లుగా పోలీసులు వెల్లడించారు.

**- ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి హెూదాలో శాంతి చర్చలకు..**

గాజర్ల రవి అలియాస్ గణేశ్ స్వస్థలం భూపాలపల్లి జిల్లా వెలిశాల. ఆయన సోదరులు ఆజాద్, అశోక్ (ఐతు) కూడా మావోయిస్టు పార్టీలో పని చేశారు. సోదరుడు ఆజాద్ గతంలో జరిగిన ఓ ఎన్‌కౌంటర్‌లో మ ృతి చెందగా.. మరో సోదరుడు అశోక్ కొన్నాళ్ల క్రితం పోలీసుల ఎదుట సరెండర్ అయ్యాడు. ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2004, అక్టోబర్‌లో జరిపిన శాంతి చర్చల్లో మావోయిస్టు పార్టీ తరపున



ప్రతినిధిగా ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి హెూదాలో గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ పాల్గొన్నారు. ఆ శాంతి చర్చల ఎజెండాను తయారు చేయడంలో కామ్రేడ్ గాజర్ల రవి కీలక పాత్ర పోషించారు.

# అందాల పోటీలకున్న ప్రాముఖ్యత ఆరుగురి ప్రాణాలకు లేదా...?





**- ఆరుగురు యువకులు చనిపోతే రెండు రోజులకు వస్తరా**
**- చావులను రాజకీయాలతో ముడిపెట్టే సంస్కృతి ఎమ్మెల్యేది**
**- సర్కారు ఇచ్చే లక్ష ఎక్స్‌గ్రేషియాను తిరస్కరించండి**
**- బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే రూ.5లక్షలు ఇప్పిస్తా**
**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని జూన్ 18 పల్లె వెలుగు ప్రతినిధి:** హైదరాబాద్‌లో జరిగిన అందాల పోటీలకు మంథని ఎమ్మెల్యే ఇచ్చిన ప్రాముఖ్యత ఆరుగురు యువకుల ప్రాణాలకు ఇవ్వలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం మహాదేవ్‌పూర్ మండలం అంబట్‌పల్లి గ్రామానికి చెందిన పట్టి మధుసూదన్, పట్టి శివమనోజ్, తోగరి రక్షిత్, కర్నాల సాగర్ లు మేడిగడ్డ బరాజ్‌లో పడి మ ృతి చెందగా వారి దశ దిన కర్మలో పాల్గొన్న ఆయన ఆ కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగానే ఆరుగురు యువకులు మేడిగడ్డ బరాజ్‌లోపడి ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఒకవైపు బరాజ్‌లో యువకుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టితే హైదరాబాద్‌లో అందాల పోటీల్లో మంథని ఎమ్మెల్యే పాల్గొన్నారని ఆయన వివరించారు. రెండు రోజుల తర్వాత యువకుల ఇండ్లకు వచ్చి పరామర్శించి లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇప్పిస్తామని చెప్పి వెళ్లాడని, కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందలేదన్నారు. మ ృతుల కుటుంబాల అవసరాలకు కనీసం రెవెన్యూ అధికారులు సైతం స్పందించలేదని, అక్కడ షామీయానాలు , నీళ్లు కూడా ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. చావులను రాజకీయాలతో ముడిపెట్టి చూసే సంస్క ృతి మంథని ఎమ్మెల్యేదని అన్నారు. మ ృతుల కుటుంబాలకు కేవలం లక్ష ఎక్స్‌గ్రేషియా ప్రకటించారని, ఇతర రాష్ట్రాల్లో కోటి రూపాయాలు ఇస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అధికారంలో ఉండి మంత్రి హెూదాలో ఉండి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతైనా ఇప్పించవచ్చు కదా అని ఆయన అన్నారు. 50ఏండ్లుగా ఓట్లు వేసి అధికారం, పదవులు ఇప్పించే వారి పిల్లలు మ ృతి చెందితే శ్రీపాద ట్రస్టు ద్వారానైనా ఐదు లక్షల సాయం చేయవచ్చు కాదా అని ఆయన అన్నారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉండి ఉద్యమకారులు చనిపోతే ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున సాయం అందించామని ఆయన తెలిపారు. మనసుంటే మార్గముంటదని, మన వాళ్లు అనుకుంటే ఏదైనా చేయవచ్చు కానీ మంథని ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాడనే విషయం అర్థం అవుతోందన్నారు. రేపటి పౌరులుగా దేశానికి ఉపయోగపడే ఆరుగురు యువకులు మృతి చెందితే కనీసం సాయం చేసి ఆదుకోవాలనే ఆలోచన చేయకపోవడం విడ్డూరమన్నారు. ప్రభుత్వం అందించే లక్ష ఎక్స్‌గ్రేషియాను మ ృతుల కుటుంబాలు తిరస్కరించాలని, మూడేండ్లలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో వస్తుందని, వెంటనే ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున సాయం అందిస్తామని, ప్రభుత్వం నుంచి రాకపోతే సొంతంగా అందిస్తానని ఆయన హమీ ఇచ్చారు. పరామర్శలు చేసి వెళ్లడం కాదు బాధిత కుటుంబాలకు ఓదార్పు కల్పించే విధంగా వ్యవహరించాలని, ఎన్ని కోట్లు ఇచ్చినా పోయిన పిల్లలు తిరిగి రారు కానీ కన్నవారికి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ఉంటుందని ఆయన గుర్తు చేశారు.



# సమస్యల వలయంలో చీర్యాల డబుల్ బెడ్రూమ్ ఇండ్లు



**రోడ్లపై పారుతున్న మురుగు నీరు**
**వసతులు లేక అవస్థలు పడుతున్న నివాసితులు**
**ఇటువైపు చూడని అధికారులు**

**కీసర. జూన్ 18. పల్లె వెలుగు** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని చీర్యాల డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నెలకొన్న సమస్యలతో నివాసితులు కొట్టు మిట్టాడుతున్నారు. ఇండ్లు లేని నిరుపేదల కోసం గత ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం లో భాగంగా కీసర మండలంలోని చీర్యాలలో 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి లబ్దిదారులకు పట్టాలు ఇచ్చారు. అధికారులు ఇండ్లు కేటాయించారు తప్ప సరైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో నేడు ఇబ్బందులు పడుతూ ఇండ్లలో నివాసం ఉంటున్నారు. వేసవిలో నీటి ఎద్దడి తీవ్ర రూపం దాల్చింది. వీధి దీపాలు పూర్తి స్థాయిలో వెలగక పోవడంతో ప్రజలు అంధకారంలో బిక్కు బిక్కుమంటూ బ్రతుకుతున్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం తో రోడ్లు కుంటలను తలపిస్తున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీరు రోడ్డుపై పారడంతో కుంటలు గా ఏర్పడి దుర్వాసన రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వీధి దీపాలు వెలగక రాత్రి వేళల్లో చిమ్మ చీకట్లు అలముకుంటున్నాయి. వర్షపు నీరు ఇండ్ల చుట్టూ నిలవడంతో పాటు, రాత్రి వేళలో పాములు, విష పురుగులు ఇండ్లలోకి వచ్చి చేరడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవనం గడుపుతున్నామని నివాసితులు వాపోయారు. రాత్రిపూట బయటకు వెళ్లాలంటే భయంగా ఉందని అన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో ఇండ్ల మధ్యలో ఉన్న రోడ్లన్నీ బురద మయంగా మారి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నీరు రోడ్లపై నిలవడంతో దుర్వాసన, దోమల బెడద ఎక్కువగా ఉండటంతో రోగాల బారిన పడుతున్నామని ఆందోళన చెందుతున్నారు. డబుల్ బెడ్‌రూమ్ కాలనీపై అధికారులు చిన్నచూపు చూస్తున్నారన్నారు. ఇక్కడ ఉండేది నిరుపేదలమేనని రెక్కాడితే డొక్కాడని మా బతుకులు. కాలనీలో తాగునీటితో పాటు పారిశుధ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాం. ఈ విషయంపై అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని సమస్యలకు పరిష్కారం చూపాలని నివాసితులు కోరుతున్నారు.



# సాగుకు సమాయత్తం అవుతున్న అన్నదాతలు

**ప్రభుత్వం విడుదల చేసిన రైతు భరోసా నిధులతో ఆనందం**
**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి జూన్ 18 పల్లె వెలుగు ప్రతినిధి:** రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది. ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో, చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ విధంగా విత్తనాల సేకరణకు ముందు రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు క ృతజ్ఞతలు తెలిపారు. సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. రైతు అభివ ృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లాలో ఇప్పటి వరకు 90,837 మంది రైతులకు 72,30,42,624 రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు పాత రైతులతో పాటు కొత్త రైతులకు కూడా రైతు భరోసా ను ఎలాంటి పరిమితులు విధించకుండా అందించాలని ప్రభుత్వం నిర్మించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు ఈ నెల 20వ తేదీ వరకు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి రైతు భరోసా అందజేస్తామని ఆయన తెలిపారు

**వానకాలం 2025 రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు**

**జూన్ 18, 2025 నాటికి** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వానకాలం - 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది. మొత్తం 282 గ్రామాల నుంచి 1,24,397 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్దిపొందేందుకు అర్హులుగా గుర్తించబడ్డారు. ఇందుకోసం 143,99,06,145 రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా, అందులో 114,50,67,074 రూపాయలు ఖజానా ద్వారా పంపిణీకి సంబంధించి నమోదయ్యారు. కాగా ఇప్పటి వరకు 90,837 మంది రైతులకు 72,30,42,624 రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయి.ఈ కార్యక్రమం రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, వ్యవసాయ అధికారులు మరియు బ్యాంకర్లు సమన్వయంతో ఈ పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

## బుజిలి మహంకాళి మాత ఆలయ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలు

**తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్**



**హైదరాబాద్ జూన్ 18 పల్లె వెలుగు ప్రతినిధి:** బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ లోని బుజిలి మహంకాళి మాత ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆలయ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొని అమ్మవారి ఆశీర్వాదంతో ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు లత ప్రేమ్ గౌడ్ మాజీ మేయర్,నవీన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షులు తోట మల్లేష్,సత్యనారాయణ,ప్రకాష్ గౌడ్,నాగేష్, తిరుమలేష్,రాములు, కుమార్,రాజు గౌడ్,పెంటయ్య మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 18 పల్లె వెలుగు ప్రతినిధి :** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని బండోని పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వావిళ్ళ క ృష?య్య యాదవ్ హైదరాబాదులోని ఎమ్మెల్యే గారి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు వావిళ్ళ క ృష?య్యకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు గ్రామ అభివ ృద్ధికి సంపూర? సహకారం అందజేస్తానని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో బండోని పల్లి గ్రామ సీనియర్ నాయకులుఎనుముల శేఖర్ రెడ్డి సత్తూరు బిక్షమయ్య బిక్షమయ్య గౌడ్ సుర వర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు

## ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఎటువంటి వస్తువిక్రయాలు జరుపరాదు.



**బేతంచెర్ల జూన్ 18 ( పల్లె వెలుగు.** బేతంచెర్ల పట్టణంలోని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠ్యపుస్తకాలు యూనిఫామ్,షూ, టై,బెల్టుల పేరుతో శ్రీ వాణి విద్యా సంస్థలతో పాటు చాలా ప్రైవేట్ పాఠశాలల్లో అమ్ముతున్నారని బేతంచెర్ల మండల ఎఐఎస్ఎఫ్ మరియు ఎఐవైఎఫ్ విద్యార్థి యువజన సంఘాల వారు, బేతంచెర్ల మండల విద్యాధికారి జి. సోమ శేఖర్ ఫిర్యాదు చేసిన సందర్బేగా,సదరు శ్రీవాణి విద్యాసంస్థ బేతంచర్ల యాజమాన్యానికి నోటీసులు జారీ చేయడమైనదని, అలాగే మిగిలిన ప్రైవేటు పాఠశాలలు కూడా ప్రభుత్వ నిబంధనలు మేరకు నిర్వహించవలెనని హెచ్చరించడమైనదని లేనిచో శాఖ పరమైన చర్యలు సంబంధిత పాఠశాలలపై తీసుకొనబడునని తెలిపారు.

పల్లె వెలుగు

గురువారం 19-06-2025

# ప్రాథమిక పాఠశాల బేరువాడ విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ.





## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య: ఎంఈఓ యాదగిరి

## పాఠశాల అభివృద్ధికి కృషి: సామాజిక సేవా కార్యకర్త కుమారస్వామి.

**కేసముద్రం, జూన్ 18 పల్లె వెలుగు** ప్రభుత్వ పాఠశాల అభివ ృద్ధికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించి వాటిని బలోపేతం చేయడానికి క ృషి చేస్తామని బేరువాడ గ్రామానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త, ధరణి రిజిస్ట్రేషన్ కన్సల్టెంట్ యజమాని జూకంటి కుమారస్వామి అన్నారు. బుధవారం కుమారస్వామి కూతురు ధరణి పుట్టినరోజు సందరరేగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో కేక్ చేయించారు. ఈ సందరరేగా పాఠశాల విద్యార్థులకు సుమారు పది వేల విలువగల నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయం చేయడం చాలా మంచి విషయమని, ఈ విధంగా సహాయం చేయడం వలన పేద విద్యార్థులకు విద్యలో సహకరించినట్టుగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉచిత యూనిఫార్మ్ లు, ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు మధ్యాహ్న భోజనం, విషయ నిపుణులతో బోధన జరుగుతుందని తెలిపారు. కావున పేద విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు ఆలోచించాలని కోరారు. కార్పొరేట్ పాఠశాలలో హంగులు, రంగులకు మోసపోయి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవద్దని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ విద్యా ప్రమాణాలు సాధించే విధంగా క ృషి చేస్తామని, యువత, గ్రామ పెద్దలు ప్రభుత్వ పాఠశాలకు పంపాలని కోరారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ప్రైవేట్ కళాశాలలను నడిపినా కానీ ఈ సంవత్సరం తమ కుమార్తె ధరణిని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్చడానికి ముందుకు వచ్చానని, ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు ఆలోచించాలని, ప్రభుత్వ పాఠశాలలో విషయ నిపుణులు, విశేష అనుభవం ఉన్న ఉపాధ్యాయులు పనిచేస్తూ నాణ్యమైన, గుణాత్మకమైన విద్యను అందిస్తారని వారిపై నమ్మకంతోనే పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రఘు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రాజు, వాగ్య, ఫైజరుద్దీన్, శ్రీనివాస్, శ్రీలత ముత్యం శ్రీను, రాహుల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# 52 మంది బాధితులకు డబ్బులు అందజేత



**మల్కాజిగిరి పల్లె వెలుగు 18:** నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ క్రైమ్ కేసులలో డబ్బులు పోగొట్టుకున్న 52 మంది బాధితులకు కోర్టు ద్వారా ప్రాసెస్ చేసి %=ం%.8,33,615/- ( ఎనిమిది లక్షల ముప్పై మూడు వేల ఆరు వందల పదిహేను రూపాయలు) సంబందిత బాదితులకు మనీ రిఫండ్ చేయడం జరిగినది. అట్టి ఆర్డర్ కాపీలను బాధితులకు బుధవారం పోలీస్ స్టేషన్లో అందజేయడం జరిగినది. బాధితులకు మనీ రిఫండ్ చేయడం లో బాగస్వామయం అయిన హెడ్ కానిస్టేబుల్ శ్రీ కాంతయ్య , కానిస్టేబుల్ రఘు ,నాగలత మరియు కుమారి, స్వప్నా ని ప్రత్యే కంగా అభినందిచడం జరిగింది. గమనిక: సైబర్ క్రైమ్ కు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఒకవేళ సైబర్ క్రైమ్ కి బాధితుగా మారినట్లయితే వెంటనే (గోల్డెన్ అవర్)1930 లేదా సైబర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేసినట్లయితే రిఫండ్ కి ఆస్కారం ఉంటుందని తెలియజేస్తున్నాం.



**తొలకరి కంటె తొందరగా రైతు భరోసాతో రైతుల ఖాతాల్లోకి నిధులు అందించి రైతుల ముఖాల్లో సంతోషాన్ని చూస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అన్నారు.**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు 18:** తొలకరి కంటె తొందరగా రైతు భరోసాతో రైతుల ఖాతాల్లోకి నిధులు అందించి రైతుల ముఖాల్లో సంతోషాన్ని చూస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అన్నారు. బుధవారం రైతు భరోసా పథకం ద్వారా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో 4291 మంది రైతుల ఖాతాల్లో 2.57 కోట్లు జమ అయిన సందరరేగా కలెక్టరు మాట్లాడుతూ రైతుల ముఖాల్లో సంతోషం కోసం రాష్ట్ర ప్రభుత్వం యాసంగి సీజన్ కంటె ముందుగానే రైతుల ఖాతల్లో నిధులు జమ చేయడం రైతుల మంచి భవిష్యత్తుకు మచ్చు తునక అన్నారు. విడతల వారిగా రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు పడతాయని, వ్యవసాయానికి పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వము రైతు భరోసా నిధులు అందించడం పై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రైతుల ఆత్మగౌరవాన్ని కాలరాసిన కూటమి ప్రభుత్వం

## రైతు భరోసా కేంద్రాల నిర్వీర్యత, కౌలు రైతుల పట్ల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శ వైయస్సార్ నాయకులు



**నందవరం పల్లె వెలుగు జూన్ 18** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎంపీ బుట్టా రేణుక ఆదేశాల మేరకు నందవరం మండల పార్టీ అధ్యక్షులు జే.శివారెడ్డి నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీ విరూపాక్షి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర రైతాంగానికి గుండె చప్పుడిలా ఉన్న వ్యవసాయ రంగాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని తీవ్రంగా విమర్శించారు. వారు మాట్లాడుతూ, గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మార్గదర్శకత్వంలో రైతులను కిందస్త స్థాయిలో ఆదుకునేందుకు విశేష కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా 10,641 రైతు భరోసా కేంద్రాలను (%=దీఖం%) ఏర్పాటు చేసి, రైతులకు ఎరువులు, విత్తనాలు, రైతు రిజిస్టర్ల ఆధారంగా అవసరమైన సేవలు, నిపుణుల సలహాలు, మార్కెట్ ధరల సమాచారం వంటి అన్ని వ్యవసాయ సంబంధిత సేవలను తమ గ్రామాల్లోనే అందించేలా ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు తొలిసారిగా సురక్షితమైన వ్యవసాయ వాతావరణం కల్పించామని గుర్తుచేశారు. అయితే ఇప్పుడు అధికారంలో ఉన్న టీడీపీ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఆ రైతు భరోసా కేంద్రాలను సగానికి పైగా నిర్వీర్యం చేసి, సేవల సరఫరా నిలిపివేసిన దుస్థితిని విరూపాక్షి రెడ్డి తీవ్రంగా ఖండించారు. "గ్రామ స్థాయిలో రైతులకు అందుబాటులో ఉన్న సేవల్ని మళ్లీ మండల కార్యాలయాల చుట్టూ తిరిగేలా చేసిన తీరు దారుణం. ఇది రైతుల గౌరవాన్ని దెబ్బతీయడమే కాదు, వారి భవిష్యత్‌ను అంధకారంలో నెట్టే చర్య," అని వ్యాఖ్యానించారు. కౌలు రైతుల పరిస్థితి మరింత విషమంగా మారిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో సుమారు 22 లక్షల మంది కౌలు రైతులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఇప్పటివరకు వారికి గుర్తింపు కార్డులు జారీ చేయకపోవడాన్ని ఆయన తీవ్రంగా విరుచుకుపడ్డారు. "గతంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతుల హక్కులను గుర్తించి, వారికీ డిజిటల్ విధానంలో గుర్తింపు కార్డులు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ ప్రక్రియను నిలిపివేసి, కౌలు రైతులను అధికారికంగా అనర్హులుగా మార్చేస్తోంది. ఇది వ్యవసాయ వ్యవస్థను దెబ్బతీసే నిర?యంగా మారుతోంది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదనంగా, కౌలు రైతులకు నష్టపరిహారం, రైతుబంధు తరహాలో భరోసా నిధులు, రుణ మాఫీ వంటి అంశాల్లో ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, రాయితీ ధరలకు విత్తనాలు, ఎరువులు అందజేయాలని, రైతు భరోసా కేంద్రాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అంతేకాక, 2024 ఎన్నికల సమయంలో టీడీపీ ఇచ్చిన హామీలన్నీ మరిచిపోయిన ఈ ప్రభుత్వం, ఏడాదిలోపు రైతు సంక్షేమంపై ఏ చారిత్రాత్మక నిర?యమూ తీసుకోలేదని మండిపడ్డారు. "కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా రైతుల మేలు కొరకు ఒక్క కొత్త పథకం ప్రకటించకుండా, గత హయాంలో ఏర్పాటైన వ్యవస్థలను నిర్వీర్యం చేయడమే పని అయిందంటే, ఇది ప్రజాస్వామ్యానికి చేటు, రైతుల జీవితాలకు ముప్పు" అని విరూపాక్షి రెడ్డి స్పష్టం చేశారు. ఈ రాష్ట్రానికి పునర్వైభవం రావాలంటే, రైతు జీవనోపాధి బలపడాలంటే, మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనకు రావాల్సిన అవసరం ఎంతయినా ఉందని పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏ క్షణమైనా రైతు పక్షాన నిలబడి పోరాడుతుందన్నారు. ఈకార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే.శివారెడ్డి గౌడ్ ,రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్.లక్ష్మీకాంత్ రెడ్డి ,నందవరం మండల జెట్పిటీసీ నిఖిల్ చక్రవర్తి,నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షులు చాంద్ భాష,మండల ప్రధాన కార్యదర్శి పేట శ్రీనివాస్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు కె.ఆర్.రామకోటేశ్వర్ రెడ్డి ,ఈశ్వర్ రెడ్డి,వెంకట్రామి రెడ్డి,గురుజాల జాన్,పల్లె శంకర్ రెడ్డి,శివన్న, నరసరాజు,కోతి ఈరన్న,సుధాకర్, నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మతి కోల్పోయిన వైసీపీ నాయకులు

## 11 సీట్లు వచ్చిన తరువాత వైసీపీ నాయకులకి మతి బ్రమించింది

## ఇచ్చిన హామీలు నెరవేర్చని జగన్ అంటూ పుస్తకాల ఆవిష్కరించండి



**నందవరం పల్లె వెలుగు జూన్ 18** వైసీపీ ప్రభుత్వంలో జగన్ ఇచ్చిన మాట చెప్పారు వ ృద్ధులకు వితంతువులకు ప్రతి సంవత్సరం 250 రూపాయలు పెంచుకుంటూ పోతానంటూ ఒక సంవత్సరం మాత్రమే పింఛన్ పెంచడం జరిగింది ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి అని ఆరోజు జగన్ హామీ ఇచ్చి ఒకరికి మాత్రమే అమ్మబడి ఇవ్వడం జరిగింది ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో హామీలను ఇచ్చి మాట నిలబట్టుకోలేని వ్యక్తి జగన్ ప్రజలను వెన్నుపోటు గొడవడం జరిగింది1 చంద్రబాబు నాయుడు తెలుగుదేశం ప్రభుత్వం లో సంవత్సరంలోపే 80 శాతం హామీలను నెరవేర్చిన గనక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది మొదటిది నార లోకేష్ ఇచ్చినటువంటి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు డీఎస్సీని నిర్వహించడం జరిగింది రెండవది దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది మూడవది తల్లికి వందనం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చిన ఘనత తెలుగుదేశం ఓటమి ప్రభుత్వము భారతదేశంలోనే ఇలాంటి పథకాన్ని అమలు చేసిన ప్రభుత్వం లేదు నాలుగవది వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రమంతా గుంతల మయం కోట ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని చోట్ల గుంతలు పూర్చడం జరిగింది ఐదవది ప్రతి గ్రామాల్లో పట్టణాల్లో సీసీ రోడ్లు కాలువలు ఏర్పాటు చేయడం జరిగింది త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తర్వాత రైతు భరోసాల ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా సంవత్సర కాలంలోనే హామీలను నెరవేర్చిన ఘనత కూటం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఎన్ని చేసినా చంద్రబాబు వెన్నుపోటుదారుడా ఇచ్చిన హామీల్లో కటింగులు చేసిన జగన్ వెన్నుపోటుదారుడా ప్రజల గమనించే 11 సీట్లకు పరిమితం చేశారు ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జి కాసిం వలి, రామక ృషా?రెడ్డి, కన్వీనర్ చిన్న రాముడు, సోమన్న, కిషోర్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# లింగపాలెం మండలం ఈ ఓ ఆర్ డి గా సుందరి బాధ్యతలు స్వీకరణ



**ఏలూరు చీఫ్ బ్యూరో జూన్ 18 పల్లె వెలుగు** ఏలూరు జిల్లా లింగపాలెం మండలం %వ%ఈ ఓ ఆర్ డి గా గా బాధ్యతలు స్వీకరించిన సుందరిని శుభాకాంక్షలు తెలియజేసిన లింగపాలెం ఎంపీడీవో.. ధర్మాజీగూడెం కార్యదర్శి లక్ష్మి మరియు లింగపాలెం మండల కార్యదర్శులు బాధ్యతలు ఈ ఓ ఆర్ డి గా బాధ్యతలు చేపట్టిన సుందరి మాట్లాడుతూ లింగపాలెం మండలానికి ఈఓఆర్డిగా బాధ్యతలు అందరి సహాయ సహకారాలతో మండలాన్ని అన్ని విధాల నడిచేందుకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు ధర్మాజీగూడెం కార్యదర్శి లక్ష్మి మరియు ఇతర కార్యదర్శులు మాట్లాడుతూ బాధ్యతలు చేపట్టిన ఈ ఓ ఆర్ డి సుందరకి శు భాకాంక్షలు తెలుపుతూ తామంత తమ సహకారాన్ని అందిస్తామన్నారు.

# ఒంటరి పోరాటం చేస్తూనే ఉన్నాను: రైటర్ మరుధూరి రాజా

తెలుగు తెరపై కామెడీని పరుగెత్తించిన సినిమా రచయితలలో మరుధూరి రాజా ఒకరు. హాస్యానికి తన మార్క్ ను జోడించినవారాయన. తెరపై ఆయన కార్డు చూసి 'హమ్మయ్య .. హాయిగా నవ్వుకోవచ్చు' అని ఆడియన్స్ అనుకున్న రోజులు ఉన్నాయి. అలాంటి మరుధూరి రాజా, ఐడ్రీమ్ వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరియర్ కి సంబంధించిన అనేక విషయాలను పంచుకున్నారు. " చిన్నప్పటి నుంచి నాకు రచన పట్ల ఆసక్తి ఉండేది. మా అన్నయ్య ఎమ్ వీ ఎస్ హరనాథరావు ప్రభావం అందుకు ఒక కారణం కావొచ్చు. ఆయన మాదిరిగానే నేను కూడా నాటకాలు రాయడంతో నా కెరియర్ ను మొదలుపెట్టాను.

# దేశంలో మళ్లీ కరోనా అలజడి.. నాలుగు కొత్త ఒమిక్రాన్ సబ్ వేరియంట్లు గుర్తింపు!

దేశవ్యాప్తంగా ఇటీవల కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ తాజా కేసుల పెరుగుదలకు ఒమిక్రాన్‌కు చెందిన నాలుగు కొత్త ఉపరకాలే (సబ్ వేరియంట్లు) కారణమని పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్‌ఐవీ) నిర్ధారించింది. జీనోమ్ సీక్వెన్సింగ్ ద్వారా ఈ కొత్త ఉపరకాలను గుర్తించినట్లు శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఈ పరిశోధన ఫలితాలు వ్యాక్సిన్‌ల సామర్థ్యాన్ని అంచనా వేయడంలో ఉపయోగపడతాయని వారు తెలిపారు. దేశవ్యాప్తంగా నమోదవుతున్న కరోనా కేసుల నమూనాలను విశ్లేషించినప్పుడు ఒమిక్రాన్‌కు చెందిన నాలుగు ఉపరకాలు వెలుగులోకి వచ్చినట్లు ఎన్‌ఐవీ-పుణె డైరెక్టర్ డాక్టర్ నవీన్ కుమార్ వివరించారు. "మేము వీటిని ఎల్ఎఫ్.7, ఎక్స్ఎఫ్‌జీ, జేఎన్.1.16, ఎన్‌బీ.1.8.1 వేరియంట్లుగా గుర్తించాం. మొదట్లో జేఎన్.1.16 వేరియంట్ వల్ల కేసులు పెరిగినా, ఈ ఏడాది మే నెల నుంచి ఎక్స్ఎఫ్‌జీ వేరియంట్ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఎల్ఎఫ్.7, ఎల్‌పీ.81.2 అనే రెండు వేరియంట్లు కలిసి ఎక్స్ఎఫ్‌జీగా రూపాంతరం చెందాయి" అని డాక్టర్ నవీన్ కుమార్ తెలిపారు. కొత్త వేరియంట్లను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి జన్యుక్రమాన్ని విశ్లేషించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతోందని ఆయన చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్ రెండో వారం నుంచి దేశంలో కరోనా కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తోంది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ప్రస్తుతం దేశవ్యాప్తంగా 6,483 కొవిడ్-19 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఈ ఏడాది జనవరి 1 నుంచి ఇప్పటివరకు కరోనా కారణంగా 113 మంది మరణించినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ముఖ్యంగా కేరళలో కొవిడ్ ప్రభావం ఎక్కువగా ఉండగా, గుజరాత్, కరా?టక, ఢిల్లీ రాష్ట్రాల్లో కూడా వైరస్ వ్యాప్తి అధికంగానే ఉంది. అయితే, ప్రస్తుతానికి ఇన్ఫెక్షన్ తీవ్రత తక్కువగానే ఉందని,



బాధితులు ఎక్కువగా ఇళ్లలోనే ఉంటూ అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. వ్యాధి లక్షణాలు స్వల్పంగా ఉండటంతో ఆసుపత్రులలో చేరేవారి సంఖ్య తక్కువగానే ఉందని తెలుస్తోంది. అయినప్పటికీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొవిడ్ నిబంధనలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.


# హ్మదాబాద్ విమాన ప్రమాదం: మానవత్వం చాటిన రాజేశ్ పటేల్, 70 తులాల బంగారం అప్పగింత

ఈ ఘోర దురెటనలో 270 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం అందరినీ తీవ్రంగా కలచివేసింది. అయితే, ఈ భయానక పరిస్థితుల్లో రాజేశ్ పటేల్ అనే వ్యాపారి చూపిన చొరవ, మానవత్వం, నిజాయితీ ఇప్పుడు అందరి ప్రశంసలు అందుకుంటున్నాయి. ప్రమాద స్థలంలో సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొనడమే కాకుండా, లక్షల విలువైన సొత్తును పోలీసులకు అప్పగించి తన గొప్ప మనసును చాటుకున్నారు.

**విమానం కూలగానే ఘటనా స్థలానికి...** నిర్మాణ రంగంలో వ్యాపారం చేసే రాజేశ్ పటేల్, అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానం కూలిపోయిన ప్రదేశానికి కేవలం 300 మీటర్ల దూరంలోనే ఉన్నారు. విమానం కూలిన వెంటనే పెద్ద శబ్దం వినిపించిందని, ఆకాశంలోకి అగ్నిగోళం ఎగసిపడిందని ఆయన తెలిపారు.

# పన్నుల వసూళ్లలో అవగాహన కల్పించండి.. వేధింపులు వద్దు

**వ్యవస్థలో లొసుగులు వాడుకుని రెవెన్యూకు గండి కొడితే కఠిన చర్యలు**
**రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల సేవలు యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలి**
**ఆదాయార్జనకు కొత్త మార్గాలు అన్వేషించండి**
**ఆదాయార్జన శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



**అమరావతిచీఫ్ బ్యూరో జూన్ 18 పల్లె వెలుగు :** రాష్ట్రంలో వ్యాపారం చేసి పన్నులు ఎగవేద్దామని అనుకుంటే ఇక కుదరదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పన్నుల ఎగవేతకు దారులు మూసేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవస్థలో లొసుగులను వాడుకుని ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించేందుకు ప్రయత్నిస్తే కఠినంగా వ్యవహరిస్తామని తేల్చి చెప్పారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు రెవెన్యూ లక్ష్యాలకు సంబంధించి ముఖ్యమైన సూచనలు చేశారు. అదే సమయంలో పన్ను వసూళ్లలో వ్యాపారులు, పన్ను చెల్లింపుదారులను ఇబ్బందులకు గురి చేయొద్దని స్పష్టం చేశారు. పన్ను వసూళ్లకు సంబంధించి వారిలో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పన్ను చెల్లింపులకు సంబంధించి 2017 నుంచి ఉన్న సమాచారాన్ని విశ్లేషించాలని సీఎం సూచించారు. ఎగవేత దారులకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాల గురించి కూడా పునరాలోచన చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ప్రభుత్వ శాఖలు చేసే పన్ను వసూళ్లకు సంబంధించి ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ కూడా చేస్తామని సీఎం చెప్పారు. ప్రజల నుంచి సంత ృప్తి వ్యక్తం కావటమే కూటమి ప్రభుత్వానికి ముఖ్యమన్నారు. మరోవైపు 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.1.24 లక్షల కోట్ల మేర ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఆదాయాన్ని పెంచుకోగలిగితే అభివ ృద్ధి, సంక్షేమాన్ని మరింత చేయగలుగుతామని సీఎం చంద్రబాబు చెప్పారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ, సహా వాణిజ్య పన్నుల వసూళ్లకు సంబంధించి ఆయా జిల్లాల జాయింట్ కమిషనర్లతో ముఖ్యమంత్రి వీడియో కానారేన్సు ద్వారా మాట్లాడారు. పన్ను వసూళ్లలో మెరుగైన ఫలితాలు సాధించటంపై చిత్తూరు, కర్నూలు, కాకినాడ, అనంతపురం, నెల్లూరు జిల్లాలకు చెందిన వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్లను సీఎం అభినందించారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను సరిచేస్తేనే సమస్యలు తొలగుతాయని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ప్రక్రియ జరగకపోతే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి శాశ్వతంగా ఇబ్బందుల్లో పడుతుందని చెప్పారు. విశాఖ, విజయవాడ లాంటి నగరాల నుంచి రాష్ట్ర ఆదాయానికి తోడ్పడేలా రెవెన్యూ ఆర్జన పెరిగేలా చూడాలని చంద్రబాబు సూచించారు.

**పెరిగిన రెవెన్యూ కలెక్షన్లు** గతేడాదితో పోలిస్తే రెవెన్యూ వసూళ్లు పెరిగాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలో 2025 ఏప్రిల్ నెలలో రూ. 906.12 కోట్లు, మే నెలలో రూ.916 కోట్ల మేర వసూళ్లు అయ్యాయని అధికారులు వివరించారు. గతేడాది ఇదే సమయానికి ఏప్రిల్ నెలలో రూ. 663.29 కోట్లు, మే నెలలో రూ.583 కోట్ల మేర ఉన్నట్టు అధికారులు సీఎంకు తెలిపారు. రాష్ట్రంలో జీఎస్టీ ఆదాయం క్రమంగా పెరుగుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జీఎస్టీ, వాణిజ్య పన్నుల రాబడి 5.71 శాతం మేర పెరిగాయని స్పష్టం చేశారు. జీఎస్టీ, వాణిజ్య పన్నులకు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 43,020 కోట్ల మేరకు వసూళ్లు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. నూతన మద్యం విధానం ద్వారా వ్యవస్థను పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. నూతన మద్య విధానం అమలు అనంతరం రాష్ట్రానికి రూ.2,432 కోట్ల మేర ఆదాయం పెరగనున్నట్టు సీఎంకు అధికారులు వివరించారు. గనుల శాఖలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపగ్రహ సమాచారాన్ని అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఖనిజాలు, ఇసుక తవ్వకాలకు సంబంధించి ఖచ్చితమైన డేటాను సేకరించడంతో పాటు ఆదాయం ఆర్జించేందుకు సాంకేతికతను వినియోగించుకోవాలని సీఎం సూచించారు. తద్వారా 30 నుంచి 40 శాతం మేర అదనంగా ఆదాయాలు పెంచుకోవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మరోవైపు రాష్ట్రంలో అటవీశాఖ ఆధీనంలో ఉన్న ఎర్ర చందనం విక్రయానికి సంబంధించి అంతర్జాతీయంగా ఉన్న ధరల్ని బేరీజు వేయాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

**పనితీరు, ప్రతిభ ఆధారంగానే పోస్టింగులు** ఆదాయార్జనలో కీలకమైన శాఖలు, విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచే అధికారులను నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సరైన వ్యక్తులు సరైన చోట్ల ఉంటేనే మెరుగైన ఫలితాలను సాధించగలుగుతామని ఆయన అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను సాధించగలిగిన వారు సరైన స్థానాల్లో ఉండాలని స్పష్టం చేశారు. దీనిపై కసరత్తు చేయాల్సిందిగా సీఎం ఆదేశించారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖకు సంబంధించిన సేవలు మరింత యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఆదాయార్జనకు కొత్త మార్గాలను అన్వేషించాలని సీఎం స్పష్టం చేశారు.

# ముక్కంటి క్షేత్రంలో యోగా



యోగాంధ్రలో భాగంగా బుధవారం శ్రీకాళహస్తిలోని రాజగోపురం వద్ద యోగాసనాలు వేశారు. ఎమ్మెల్యే సుధీర్, కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ.. యోగాంధ్రలో భాగంగా జిల్లాలో 9 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. యోగా.. మన శరీరానికి మేలు చేయడంతో పాటు ఏకాగ్రతను పెంచడం, మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తుందన్నారు. జీవితంలో మార్పు.. ఆరోగ్యం కోసం రోజూ యోగాకు అరగంట కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ శుభం బన్సల్, పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, జిల్లా అధికారి జనార్దనరెడ్డి, ముక్కంటి ఆలయ ఈవో బాపిరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, ఇతర అధికారులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## స్టాప్ డయేరియా కాంపెయిన్ 2025 అవగాహన కార్యక్రమం

**స్టాప్ డయేరియా కాంపెయిన్ 2025 (జూన్ 16 నుండి జులై 31 2025) వరకు ఐటీడీఏ నందు అవగాహన**




**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూన్ 18:** స్టాప్ డయేరియా కాంపెయిన్ 2025 లో భాగంగా జూన్ 16 నుండి జులై 31 2025 వరకు అవగాహనా కార్యక్రమాల్లో భాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ సహకారంతో ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐటీడీఏ నందు అవహగన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతి అంగన్వాడి కేంద్రం లో డయేరియా పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని మరియు 05 సం%శ్రీశ్రీ% లోపు వున్నా పిల్లలు డయేరియా భారిన పడకుండా వుండే విధంగా ఎలాంటి జాగ్రతలు తిసుకుకోవలో చర్చించడం జరిగింది . అంగన్వాడి టీచర్లకు సహాయ సహకారాలు అందిచడానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ వారి చేత మహిళా స్వయం సహాయక బ ృందాలతో అందరికి మండల హెడ్ కోటర్స్ లో అవగాహనా కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా ఓ ఆర్ (ఓరల్ రి హైడ్రేషన్ సొల్యూషన్) మరియు జింక్ తాయారు చేసే విధానం మరియు ఉపయోగించే విధానము అంగన్వాడి టీచర్లకు వివరించడం జరిగింది, తదుపరి వచ్చే రోజుల్లో అంగన్వాడి కేంద్రాల్లో ఓ ఆర్ ఎస్ (ఓరల్ రి హైడ్రేషన్ సొల్యూషన్) మరియు జింక్ అందు బాటు లో పెట్టి పిల్లలు డయేరియా భారిన పడకుండా చూసుకోవాలని డయేరియా భారిన పడినట్లయితే అంగన్వాడి కేంద్రాల చుట్టూ ప్రక్కల సూచి శు భ్రత పాటిస్తూ హ్యాండ్ వాష్ వంటి వివిధ వాటిపై అవహగన కల్పించాలని కోరడమైనది. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ సుమలత , డి ఆర్ డి ఏ. ఏ పి డి చౌహాన్ , సిడిపిఓ ఏటూరునాగారం శ్రీమతి, ఇపీ ప్రేమలత , ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు , ఆశ, ఏఎన్ఎం లు , అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు




# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి.





**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 18 :** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.

**బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో** గ ృహ నిర్మాణ సంస్థ, ఇంజనీరింగ్ అధికారులు, 10 మండలాల అధికారులు, ఏ పి ఎం లు, పంచాయితి సెక్రటరీల తో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు ఎలా జరుగుతున్నాయని గ్రామాల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, మొదటి విడతలో చేపట్టిన ఇండ్లను అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని, నిర్మాణ పనులలలో వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్మాణ దశలను బట్టి దశల వారీగా లబ్ధిదారులకు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాలకు విడతల వారిగా 5 లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో ఇసుక అక్రమ రవాణా నిర్మూలించేందుకు టోకెన్ పద్ధతిని ప్రవేశపెట్టాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాతో టోకెన్ల జారీ విధానంపై ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళను మ్యాపింగ్ చేయాలని సూచించారు. లబ్ధిదారుని గ ృహ నిర్మాణ అవసరాన్ని బట్టి టోకెన్లు జారీ చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, ఏఈలు ఇసుక టోకెన్ల జారీని చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో గ ృహ నిర్మాణ సంస్థ, ఇంజనీరింగ్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, ఏ పి ఎం లు, సి సి లు, పంచాయతీ కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు






**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 18:** రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు సందర్శించి, ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ కార్యక్రమానికి వచ్చిన గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షల కార్యక్రమంలో హైపర్ టెన్షన్ డయాబెటిక్ టీబి సుఖ వ్యాధులు మరియు హెచ్ఐవి వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తున్నారని ,దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, దానితోపాటు వ్యాధులు రాకుండా శారీరక శ్రమ, ఆరోగ్య సూత్రాలను, ముందస్తు జాగ్రత్తలను పాటించడంతోపాటు పోషకాహార ఆహారాన్ని తీసుకోవడం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొంది వ్యాధులు దరిదాపులకు రాకుండా ఉంటాయని వివరించారు. వ్యాధి నిర్ధారణఅయిన వ్యక్తులకు వెంటనే మందులను పంపిణీ చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ రామచంద్రాపూర్ సెంటర్లో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేసి , సకాలంలో పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించి ఆరోగ్యవంతమైన పిల్లలుగా తయారు చేసే బాధ్యత ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలపై ఉన్నదని వివరిస్తూ, ఇమ్యునైజేషన్ డ్యూబి లిస్టును ,వ్యాక్సిన్ వి.వి.ఎం., కండిషనింగ్ ఐస్ పాక్స్, రిజిస్టర్ లను, పరిశీలించి సిబ్బందితో మాట్లాడుతూ, వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో, ప్రతి ఆశా కార్యకర్త వారానికి, ఒక ఇంటిని సుమారు రెండు పర్యాయాలు సందర్శించి, దోమల లార్వా కంటైనర్లను తొలగించి ,నీటి నిలువలపై మూతలు పెట్టించడం, మురికి కాలువలపై గ్రామ పంచాయతీ సిబ్బందితో స్ప్రేలు చేయించడం, నీటినిలువలపై ఆయిల్ బాల్ వేయించడం లాంటి చర్యలను చేపట్టాలని సిబ్బందికి వివరించారు. దానితోపాటు సాయంత్రం కాగానే ఇంటి తలుపులు కిటికీలు మూసివేసి ఉంచాలని ప్రతి వ్యక్తి ఫుల్ హాండ్స్ దుస్తులను వేసుకోవాలని మస్కిటో కాయలను వాడడం లాంటి విషయాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రణధీర్ డెమో సంపత్ హెచ్ఐవి ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి స్వఛరేద సంస్థల సిబ్బంది ఆరోగ్య కార్యకర్త శ్రీలత మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మామిడి రైతుకు మద్దతేదీ?

మామిడికి మద్దతు ధరపై ప్రభుత్వ ప్రకటనలు, అధికారుల ఆదేశాలను గుజ్జు పరిశ్రమలు, ర్యాంపు యజమానులు, వ్యాపారులు పట్టించుకోవడం లేదు. వీరంతా సిండికేటుగా మారి బుధవారం ర్యాంపుల వద్ద కొనుగోళ్లను ఆపేశారు. దీంతో రైతులు పడిగాపులు గాస్తున్నారు. తోతాపురి టన్ను మద్దతు ధర రూ.8వేలు కాగా.. కనీసం రూ. 6వేలకైనా కొనాలని రైతులు ప్రాధేయపడుతున్నా వ్యాపారులు బేఖాతరు చేస్తున్నారు. చివరకు బుధవారం రూ.3వేలకు ధర పడిపోయింది. చీకటి పడ్డాక కొందరు రూ.1500కే కొనుగోలు చేశారు. మామిడి కోత కూలీ, రవాణాకుగాను టన్నుకు రూ.2500 ఖర్చవుతోందని రైతులు అంటున్నారు. చివరకు ఈ కూలి ఖర్చులూ రాక చేతినుంచి పడుతోందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. టన్ను రూ.2వేలకు కూడా కొనుగోలు చేయకపోవడంతో కొందరు కడుపుమండి ట్రాక్టర్లలో తెచ్చిన మామిడి కాయలను రోడ్డుపక్కన పడేసి వెళ్లిపోతున్నారు.

ఇక, మరోవైపు గుజ్జు పరిశ్రమలకు ట్రాక్టర్లలో తీసుకెళ్తే అన్‌లోడింగ్‌కు రోజుల తరబడి వేచిచూడాల్సి వస్తోంది. దీంతో ట్రాక్టర్లు దొరకడంకూడా కష్టమవుతోంది. దామలచెరువు పరిసరాల్లోని ర్యాంపుల యజమానులు ఒక్కటై ఇబ్బందులు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, జగన్మోహన్, మురళీమోహన్, కలెక్టర్ వెంకటేశ్వర్, ఉద్యాన శాఖ అధికారులు, మ్యాంగోనగర్‌కు వచ్చి వ్యాపారులతో, గుజ్జు పరిశ్రమల యజమానులు, ర్యాంప్ నిర్వాహకులతో చర్చించినా ఫలితం కనిపించలేదు. మామిడి తోటల్లో తోతాపురి కాయలన్నీ పక్వానికి వచ్చి రాలిపోతున్నాయని, త్వరతగతిన కొనుగోళ్లు చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకొని తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా, ఎస్పీ హర్షవర్ధనరాజు బుధవారం దామలచెరువులోని మ్యాంగోనగర్‌కు వచ్చి వ్యాపారులు, సప్లయర్లతో మాట్లాడారు. మద్దతు ధరకు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథరామిరెడ్డి, మండల ఉద్యాన అధికారి శైలజ బుధవారం మ్యాంగోనగర్‌లో పర్యటించారు. గుజ్జుపరిశ్రమల యజమానులు, ర్యాంప్‌లవద్ద సప్లయర్లు, మండీ వ్యాపారులు తోతాపురి మామిడికాయలు కొనుగోలు చేసి రైతులకు సహకరించాలని కోరారు. ర్యాంప్‌ల వద్ద టోకెన్లు ఇచ్చి రైతులు ఇబ్బందులు పడకుండా మద్దతు ధరకు కొనాలని లేదంటే చర్యలు తీసుకుంటామన్నారు.

**'మద్దతు' లేకుంటే కఠిన చర్యలు: కలెక్టర్**

తోతాపురి మామిడిపై మద్దతు ధరకన్నా తక్కువ చెల్లించేవారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకటేశ్వర్ హెచ్చరించారు. కలెక్టరేట్ నుంచి బుధవరాం గుజ్జు పరిశ్రమ యాజమాన్యం, అధికారులతో ఆయన వర్చువల్‌గా సమీక్షించారు. 'దామలచెరువులోని ట్రేడర్లు రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారని మా ద ృష్టికి వచ్చింది. మద్దతు ధరకంటే తక్కువ ఇస్తే చర్యలు తీసుకుంటాం.

# ఉంగుటూరు నియోజకవర్గంలోని కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యలను తెలుసుకుని, వినతిపత్రాలు స్వీకరించిన కేంద్ర సాధికార కమిటీ సభ్యులు





**ఏలూరు చీఫ్ బ్యూరో , జూన్, 18: పల్లె వెలుగు** కొల్లేరు ప్రాంతంలోని ప్రజల జీవన స్థితిగతులు, వారి సమస్యలను ఆ ప్రాంతానికి చెందిన మహిళలు, మత్స్యకారులు, రైతులు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున ఏలూరు కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలుకు బుధవారం తరలివచ్చి కేంద్ర సాధికార కమిటీ గౌరవ సభ్యులు చంద్రశేఖర్ గోయల్, మెంబెర్ కార్యదర్శిలు డా. జె.ఆర్. భట్, జి. భానుమతి, కమిటీ సభ్యులు సునీల్ లిమాయే, ప్రకాష్ చంద్ర భట్ లకు విన్నవించుకున్నారు. . ఈ సందరరేగా కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల సమస్యలను సానుకూల ద ృక్పధంతో పరిశీలించి వారికి వ్యయం జరిగేలా చూడాలని కమిటీని కోరారు. కొల్లేరు అభివ ృద్ధి బోర్డు తిరిగి ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కొల్లేరు అభయారణ్య పరిధిలోని 14 వేల ఎకరాల జిరాయితీ భూమిదారులు, 20 వేల ఎకరాల డి.ఫారం పట్టాదారుల హక్కులను కాపాడాలని, కొల్లేరు ప్రాంతంలోని 20 వేల మందికి పైగా రైతులు మారారన్నారు. ప్రభుత్వాలు కాంటూర్ పరిధిని తగ్గిస్తామని హామీ ఇచ్చారని, కానీ అది అమలు జరగలేదన్నారు. కొల్లేరు పరిధిలోని డ్రైన్లు డీసిల్టింగ్ చేయని కారణంగా కొల్లేరు ప్రాంతం వర్షాకాలం, వరదల సమయంలో ముంపునకు గురి అవుతున్నదన్నారు. డ్రైన్ల మరమ్మత్తులకు 3 కోట్ల రూపాయలు మంజూరైనప్పటికీ అభయారణ్య పరిధి అని పనులు చేపట్టలేదన్నారు. కొల్లేరు ప్రాంతంలోని ప్రజలు పర్యావరణం ప్రేమికులని, పక్షుల రక్షణకు వారు కట్టుబడి ఉన్నారన్నారు. ఆ ప్రాంత ప్రజల జీవనోపాధి మెరుగుదలకు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. వన్యప్రాణి అభయారణ్యం అభివ ృద్ధి కి ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. కొల్లేరు ఆపరేషన్ సమయంలో భూములు కోల్పోయిన జిరాయితీ, బి.ఫారం పట్టాదారులకు న్యాయం చేయాలనీ కోరారు. రాష్ట్ర ఫిష్ ఫార్మర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నంబూరి వెంకటరామరాజు మాట్లాడుతూ కొల్లేరు పేరంటంలో పర్యావరణం, పక్షులు, భూమి, చేపలు, నీటికి ఎన్నో శతాబ్దాల నుండి సంబంధం ఉందన్నారు. కాలానుగుణంగా అది మారుతూ వచ్చిందన్నారు. ఇక్కడ పర్యావరణ, పక్షులను కాపాడేది రైతులేనన్నారు. కొల్లేరు అభయారణ్యం నోటిఫికేషన్ విడుదల, చట్టంగా రూపొందించే సమయంలో ఆ విషయంపై పరిణామాలపై ఆ ప్రాంత ప్రజలకు ఎటువంటి అవగాహన కలిగించలేదని, అందుకే ఇప్పుడు ఎటువంటి పరిస్థితి వచ్చిందన్నారు. కొల్లేరు ప్రాంతంలోని కాలువలు, డ్రైన్లలో చెత్తను తొలగించని కారణంగా, సరైన నిర్వహణ పనులు చేపట్టని కారణంగా ప్రతీ సంవత్సరం వరదల సమయంలో కొల్లేరు ప్రాంతం ముంపునకు గురవుతుందన్నారు. కొల్లేరు ప్రాంతంలో లక్షలాది మంది ప్రజలు జీవిస్తున్నారని, ప్రజల పౌర హక్కులకు, జీవన విధానాలకు ఎటువంటి భంగం కలగకుండా మానవీయ కోణంతో చూడాలన్నారు. శివాజీ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో 122 గ్రామాలున్నాయని, అధికశాతం ఎస్సీ, ఎస్టీ, బిసి కులాలకు చెందిన ప్రజలున్నారన్నారు. కొల్లేరు అభయారణ్యం చట్టం చేసినప్పుడు ఆ ప్రాంత ప్రజలకు కనీస అవగాహన కలిగించలేనిదన్నారు. ఆ సమయంలో ఒకే ఒక వ్యక్తి స్పందించారని, దీనినిబట్టి కొల్లేరు చట్టంపై ఏ విధమైన అవగాహన కలిగించారన్నది స్పష్టం అవుతుందన్నారు. సైదు సత్యనారాయణ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో 4 లక్షలకు పైగా ప్రజలు జీవిస్తున్నారని, జిరాయితీ, బి.ఫారం పట్టాదారుల హక్కులను కాపాడి, ఆ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, అటవీ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, అటవీ ప్రిన్సిపాల్ చీఫ్ కన్సర్వేటర్ అజయ్ కుమార్ నాయక్, మత్స్యశాఖ కమీషనర్ రమాశంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, డిఎఫ్ఓ లు శుభం, విజయ,డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# గగనంగా నైరుతి చినుకు



చిత్తూరుజిల్లాలో విచిత్రమైన వాతావరణం నెలకొంది. వాతావరణం చల్లగా ఉంటున్నా, మబ్బులు కమ్ముకుంటున్నా నైరుతి చినుకులు కురవడం గగనంగా మారింది. ఎండలు మండిపోయిన మార్చి, ఏప్రిల్ నెలల్లో జిల్లావ్యాప్తంగా 16.4 మిమీ సాధారణ వర్షపాతం బదులు 40.4 మి.మీ, మేనెలలో సాధారణ వర్షపాతం 4.5 మిమీ బదులు 158.5 మి.మీ వర్షం కురిసింది. ఎండాకాలంలో వానాకాలంలా వాతావరణం నెలకొనగా, వానాకాలం ప్రారంభమై మూడోవారం ప్రారంభమైనా ఇప్పటికీ వేసవి కాలాన్నే తలపిస్తోంది. తీవ్ర వర్షాభావం నెలకొంది. చినుకు రాలకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. 31 మండలాల్లో జూన్ నెల సాధారణ వర్షపాతం 80.9 మిమీ కాగా, మంగళవారం నాటికి 33.3 మిమీ మాత్రమే కురిసింది. వానలు దంచేస్తాయి అనుకుని కలలు కన్న రైతాంగం దిగాలు పడుతోంది. అక్కడక్కడా బొటాబొటి చినుకులు తప్ప పంటలకు అనువుగా వర్షాలు కురవడం లేదు. యాదమరి, నింద్ర మండలాల్లో మాత్రమే సాధారణానికి మించి అధిక వర్షపాతం నమోదుకాగా, ఒక్క మండలంలో సాధారణం, 10 మండలాల్లో లోటు, 18 మండలాల్లో అత్యధిక లోటు వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ పేర్కొంది. అత్యధిక లోటు వర్షపాతం నమోదైన మండలాల్లో రొంపిచెర్ల, పులిచెర్ల, వెదురుకుప్పం, పూతలపట్టు, ఐరాల, సోమల, చౌడేపల్లి, పుంగనూరు, పెద్దపంజాణి, గంగవరం, తవణంపల్లి, పలమనేరు, బైరెడ్డిపల్లి, వి.కోట, శాంతిపురం, బంగారుపాళ్యం, కుప్పం, రామకుప్పం ఉన్నాయి. ఈ నెలలో రామకుప్పం మండలంలో 69.6 మిమీ వర్షం బదులు చుక్క వాన కూడా కురవకపోవడం విచిత్రం. బంగారుపాళ్యంలో 74.1 మి.మీ బదులు ఇంతవరకు 2.6 మిమీ, చౌడేపల్లిలో 91.1 మిమీ బదులు 4 మిమీ, పలమనేరులో 80.1 బదులు 4 మిమీ వర్షం కురవడం రైతుల్లో ఆందోళన కలిగిస్తోంది.

# చెవిరెడ్డి అరెస్ట్ పై ఆయన భార్య లక్ష్మి స్పందన

వైసీపీ నేత, చంద్రగిరి మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి సిట్ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. నిన్న బెంగళూరు విమానాశ్రయంలో ఈ అరెస్ట్ అత్యంత నాటకీయ పరిణామాల మధ్య జరిగింది. ఈ అరెస్ట్‌ను ఖండిస్తూ ఆయన సతీమణి లక్ష్మి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. తన భర్త నిర్దోషి అని, కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నిన్న బెంగళూరు విమానాశ్రయం నుంచి విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, ఆయనపై అప్పటికే లుకౌట్ నోటీసులు జారీ అయి ఉండటంతో ఇమ్మిగ్రేషన్ అధికారులు ఆయన్ను అడ్డుకున్నారు. వెంటనే ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ పోలీసులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న సిట్ అధికారులు హుటాహుటిన బెంగళూరుకు చేరుకుని చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ను విజయవాడకు తరలించారు.ల్ల చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అరెస్ట్ విషయం తెలియగానే ఆయన సతీమణి లక్ష్మి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త ఏ తప్పూ చేయలేదని, ఆయన్ను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆమె ఆరోపించారు. ఈ అరెస్ట్‌కు నిరసనగా ఆమె అర్ధరాత్రి 1 గంట నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకు రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలిపారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోంది. ఏ తప్పు చేయని చెవిరెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారు" అని లక్ష్మి అన్నారు. న్యాయస్థానాలపై తమకు పూర్తి నమ్మకం ఉందని, తన భర్త కడిగిన ముత్యంలా ఈ కేసు నుంచి బయటకు వస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే చెవిరెడ్డి విడుదల అవుతారని ఆమె పేర్కొన్నారు.

# జూన్ 21వ తేదీన తారకరామా స్టేడియం నందు జరిగే యోగా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్



**తిరుపతి చీఫ్ బ్యూరో , జూన్ 18 పల్లె వెలుగు** :జూన్ 21వ తేదీ జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా తారక రామ స్టేడియం నందు ఏర్పాట్లును తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ పర్యాటకశాఖ ఆర్డి రమణ ప్రసాద్ తో కలిసి పర్యవేక్షిస్తూ .. జూన్ 21వ తేదీన తారకరామా స్టేడియం నందు సుమారు 10 వేల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందుకు తగిన ఏర్పాటులను పగడ్బందీగా చేపట్టాలని తెలిపారు.

# వైసిపి ఎస్టీ కార్యదర్శిగా ఈశ్వర్ నాయక్



**బనగానపల్లె జూన్ 18 పల్లె వెలుగు** వైయస్సార్ పార్టీ రాష్ట్ర ఎస్టీ విభాగ కార్యదర్శిగా చినరాజుపాలెం తండాకు చెందిన ఈశ్వర్ నాయక్ ను పార్టీ విభాగము నియమించినట్లు బనగానపల్లె వైయస్సార్ పార్టీ ప్రచార కార్యదర్శి తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం ఈశ్వర్ నాయక్ మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాకు అప్పగించిన బాధ్యతను పెద్దల సహకారంతో సమర్ధవంతంగా నిర్వహిస్తానని, తనకు ఈ పదవి రావడానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి యువ నాయకుడు కాటసాని ఓబుల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు.

# ఘనంగామాజీఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 18 పల్లె వెలుగు** మాజీ ప్రభుత్వవిప్పు మాజీ ఎమ్మెల్సీ కర్నూల్ పార్లమెంటరీ వైసీపీ ఇన్చార్జి గంగుల ప్రభాకర్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలలు ఘనంగా జరిగాయి. బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలో మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన కేకును కట్ చేసిన ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ గోట్లూరు సుధాకర్ రెడ్డి, గంగుల రామిరెడ్డి గూబగుండం వెంకటసుబ్బారెడ్డి, పెద్ద కందుకూరు రాజగోపాల్ రెడ్డి పవన్ కలసి కట్ చేశారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో కలకాలం ఉండాలని శ్రీ అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి దీవెనలు మెండుగా ఉండాలని వారు ఆకాంక్షించారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు గంగుల అభిమానులు పాల్గొన్నారు.

# చంద్రబాబు మాటల మనిషి, అమరావతిపై 20 జిల్లాల్లో వ్యతిరేకత: చింతా మోహన్

మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. చంద్రబాబు కేవలం మాటల మనిషి మాత్రమేనని, ఆయన హయాంలో రాష్ట్రంలో అభివ ృద్ధి శూన్యమని వ్యాఖ్యానించారు. అమరావతి రాజధాని నిర్మాణం, రాష్ట్రంలో శాంతిభద్రతలు, అవినీతి వంటి పలు అంశాలపై ఆయన ఘాటుగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంత ృప్తి నెలకొందని చింతా మోహన్ పేర్కొన్నారు. ముఖ్యంగా రాజధాని అమరావతి విషయంలో రాష్ట్రంలోని 20 జిల్లాల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోందని ఆయన తెలిపారు. "మూడడుగుల గొయ్యి తీస్తేనే నీళ్లు వచ్చే ప్రాంతంలో 50 అంతస్తుల సచివాలయం కడతారా?" అని ఆయన ప్రశ్నించారు. అమరావతి దేవతల రాజధాని అనడం కూడా సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. సొంత నియోజకవర్గమైన కుప్పంలోనే పేదరికాన్ని, మహిళలపై అత్యాచారాలను, దాడులను అరికట్టలేని చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని, దేశాన్ని ఎలా అభివ ృద్ధి చేస్తారని చింతా మోహన్ నిలదీశారు.

# రేపు భీమవరం డిఎన్ఆర్ కాలేజీలో రాష్ట్రస్థాయి మెగా యోగ ఈవెంట్ నిర్వహణ.

**అధికారులు ఏర్పాట్లను పకడ్బందిగా పూర్తి చేయాలి..**

**సుమారు 6 వేలు మంది పాల్గొనే లక్ష్యంగా అథ్లెటిక్స్, స్పోర్ట్స్ గ్రూప్స్, యూత్ గ్రూప్స్ తో యోగా ప్రదర్శన, ప్రాంగణం చుట్టూ 10 ఎల్ఈడి స్క్రీన్ లు ఏర్పాటు**

**యోగాలో పాల్గొననున్న జిల్లాలోలోని కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఉపసభాపతి, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం: జూన్, 2025.** గురువారం19వ తేదీ భీమవరం డిఎన్ఆర్ కళాశాలలో నిర్వహించునున్న రాష్ట్రస్థాయి యోగా ప్రదర్శన విజయవంతానికి సమిష్టిగా క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రేపు 19వ తేదీ యోగ ఏర్పాట్లపై విధులను అప్పగించిన అధికారులతో సమీక్షించి, పలు ఆదేశాలను జారీ చేశారు. త్రాగునీటి ఏర్పాట్లు పక్కగా ఉండాలని, మెడికల్ సిబ్బంది అవసరమైన మందులతో సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రజలకు ఇబ్బంది లేని విధంగా ట్రాఫిక్ నియంత్రణ చేయాలని, బస్సులు పార్కింగ్ ను నిర్దేశించిన ప్రదేశంలో ఉంచేలా చూడాలన్నారు. యోగ కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఉపసభాపతి కనుమూరి రఘురామ క ృష?ంరాజు, రాజ్యసభ సభ్యులు, శాసనసభ్యులు, మండలి సభ్యులు, అధికారులు, పత్రికా ప్రతినిధులు, తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఎక్కడ ఏ విధమైన లోటుపాట్లకు తావులేని విధంగా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, భీమవరం డిఎస్పి ఆర్.జి జయ సూర్య, విధులు కేటాయించిన అధికారులు, తహసీల్దారులు, తదితరులు పాల్గొన్నారు



# యోగా విజేతల స్ఫూర్తి.. యోగాంధ్ర దీప్తి







- ఘనంగా రాష్ట్రస్థాయి యోగా పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం
- 15 కేటగిరీల పోటీల్లోని 193 మంది విజేతలకు సత్కారం
- మాసోత్సవాల ఐక్యతా రాగంతో ప్రజలందరి హృదయాల్లో యోగా ముద్ర
- యోగా జీవన విధానంలో అంతరాగం కావాలనేదే యోగాంధ్ర లక్ష్యం
- గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి కృషితో యోగాకు విశేష ప్రాచుర్యం
- రాష్ట్ర పర్యాటక ప్రాంతాల ఔన్నత్యమూ సరిహద్దులు దాటింది
- వైద్య పర్యాటకాన్నీ పెద్దఎత్తున ప్రోత్సహించనున్న ప్రభుత్వం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- థీమాటిక్ ఫ్లోటింగ్ యోగాలో ప్రపంచ రికార్డు సాధించిన ఎన్టీఆర్ జిల్లాకు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన మంత్రి

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 18 పల్లె వెలుగు** భారతదేశానికి మాత్రమే సొంతమైన అదుతేమైన, సాంస్కృతిక వారసత్వ సంపదను ప్రతిఒక్కరికీ చేరువచేసి ప్రజల జీవన విధానంలో యోగాను అంతరాగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు, ప్రోత్సహించేందుకు యోగాంధ్ర మాసోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోందని, యోగా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారి సూర్తే, యోగా విశిష్టతను ముమ్ముందుకు తీసుకెళ్లే దిక్సూచి అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. బుధవారం నగరంలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ రాష్ట్రస్థాయి యోగా పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి డాన్‌బాస్కో స్కూల్‌లో ఈ నెల 16, 17, 18వ తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 15 కేటగిరీల్లో 42 అంశాల్లో 526 మంది పాల్గొనగా 193 మంది విజేతలుగా నిలిచారు. ఆసనాల ప్రదర్శన, సూర్య నమస్కారాల ఛాలెంజ్, కళాత్మక యోగా, యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, యోగా క్విజ్, యోగా ఎస్సే, యోగా షార్ట్ ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీ ఇలా వివిధ అంశాల్లో జరిగిన పోటీల్లో రాష్ట్రం నలుమూల నుంచి పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పర్యాటకం, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్.. ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ ఎ.సిరి, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులతో కలిసి బహుమతులు అందజేసి, అభినందనలు తెలిపారు. ఈ సందరరేగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా, చివరిగా రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నానని.. రాష్ట్రస్థాయి పోటీల్లో 38 మంది అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల నుంచే ఉన్నారని.. అత్యంత పారదర్శకంగా పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రధాని కృషితో నేడు యోగా ప్రపంచంలో దాదాపు 175 దేశాలకు చేరువైందని, కెనడాలో జీ7 శిఖరాగ్ర సదస్సులో తీరికలేకున్నా గౌరవ ప్రధానమంత్రి అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొనలాంటూ పిలుపునిచ్చారంటే ఆయన తపన అర్థమవుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మరో అడుగు ముందుకేసి నభూతో నభవిష్యతి తీరుగా యోగాంధ్ర మాసోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించి, యోగాకు విశేష ప్రాచుర్యం కల్పిస్తున్నారన్నారు. రెండు కోట్ల మంది రిజిస్ట్రేషన్లను లక్ష్యంగా చేసుకుంటే ఏకంగా అది రెండు కోట్ల 30 లక్షలకు చేరిందని వివరించారు. యోగాంధ్రలో భాగంగా 103 పర్యాటక ప్రాంతాల్లోనూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి, ఆయా ప్రదేశాల ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పామని, వైద్య పర్యాటకాన్ని కూడా పెద్దఎత్తున ప్రోత్సహించనున్నట్లు వెల్లడించారు. వికసిత్ భారత్, స్వరా?ంధ్ర సాకారానికి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్‌ను నెం.1గా నిలిపేందుకు యోగా అదుతేమైన మార్గం వేస్తుందనడంలో సందేహం లేదని మంత్రి పేర్కొన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహిస్తూ ఎన్టీఆర్ కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నేత ృత్వంలోని జిల్లా అధికార యంత్రాంగం థీమాటిక్ ఫ్లోటింగ్ యోగా ప్రపంచ రికార్డు సాధించినందుకు గర్వంగా ఉందని, ఇందులో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

**యోగాంధ్ర.. ఓ గొప్ప క్రతువు: మంత్రివర్యులు కందుల దుర్గేష్:** యోగాంధ్ర మాసోత్సవాలు ఓ గొప్ప క్రతువని.. ఒక్క రోజుకే పరిమితం చేయకుండా యోగా గొప్పతనాన్ని ప్రజలందరికీ వివరించి, అన్ని వర్గాల ప్రజల జీవితంలో భాగం చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మానసిక ప్రశాంతత ఉంటే చేసే పని ఏదైనా మంచి ఫలితాలు వస్తాయని.. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం యోగాతో సొంతమవుతుందన్నారు. భవిష్యత్తు బంగారుమయం కావడానికి యోగా దోహదపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఐరోపా దేశాల్లో సైతం మన భారతీయ యోగా, వెల్‌నెస్‌కు మంచి పేరుందని.. ఇటీవల తన పర్యటనలో గుర్తించినట్లు మంత్రి తెలిపారు. ప్రధాని యోగాలో విశ్వగురు అని పేర్కొన్నారు. ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలతో కష్టమైనా సరే చాలా ఇష్టంతో యోగా పోటీలు నిర్వహించామని.. జూనియర్, యంగ్, సీనియర్ విభాగాల్లో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. నాలుగు లక్షల మందికిపైగా గ్రామస్థాయిలో పాల్గొనగా.. రాష్ట్రస్థాయి పోటీలకు 526 మంది అర్హత సాధించగా, 193 మంది విజేతలుగా నిలిచారన్నారు. ఈ నెల 21న విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో గౌరవ ప్రధానితో కలిసి ఆసనాలు వేసే కార్యక్రమంలో విజేతలు పాల్గొంటారన్నారు. నేడు విజేతలుగా నిలిచిన వారు యోగాను ముమ్ముందుకు తీసుకెళ్లేందుకు టార్చ్ బేరర్స్ అని, ఇది ఆరంభం మాత్రమేనని పేర్కొన్నారు. ఇదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా యోగా పోటీలు నిర్వహించిన విధానాన్ని సెకండరీ హెల్త్ డైరెక్టర్ ఎ.సిరి వివరించారు. **ఇది ఈవెంట్ కాదు.. మూవ్‌మెంట్: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ** యోగాంధ్ర అనేది ఒక ఈవెంట్ కాదని.. ఓ గొప్ప ఉద్యమం అని గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి సూర్తితో యోగా ప్రతిఒక్కరికీ చేరువవుతోందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. రాష్ట్రంలోని మూలమూలకూ యోగా చేరువైందని, ప్రతిఒక్కరిలో యోగా ముద్ర పడిందని పేర్కొన్నారు. కళాత్మక యోగాతో యోగా గొప్పదనాన్ని చాటిచెప్పేందుకు నిర్వహించిన పోటీల్లో భాగంగా రాష్ట్రస్థాయి పోటీలు జిల్లాలో నిర్వహించడం జిల్లాకు గర్వకారణమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామత్లేహి, డా. రత్నప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు. విజేతలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**వీర సైనికుల త్యాగాల స్మరణలో..** ఆపరేషన్ సిందూర్‌లో ప్రాణత్యాగం చేసిన వీర సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ కార్యక్రమంలో రెండు నిమిషాల మౌనం పాటించారు. అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ నేపథ్యంతో సాగిన కళాత్మక ప్రదర్శన ప్రేక్షకుల్లో దేశభక్తి సూర్తేని నింపింది. మన వీర సైనికుల పోరాట పటిమ, దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలను గుర్తుచేస్తూ సాగిన ప్రదర్శన ప్రతిఒక్కరి మనసులను కదిలించింది. కార్యక్రమంలో భాగంగా ప్రజ్ఞా యోగా – ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రదర్శనతో పాటు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తాం..

**ఈఏడాది జిల్లాలో 15వేల హెక్టార్లో ఆయిల్ ఫామ్ సాగు టార్గెట్..**

**ఆయిల్ ఫామ్ సాగుచేసే రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకరిస్తుంది..**

**జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయిలో మోనాటరింగ్ కమిటీ ఏర్పాటు..**

**పెదవేగిలోని ఆయిల్ ఫామ్ పరిశోధనా కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహార్ ..**



**ఏలూరు/పెదవేగి చీఫ్ బ్యూరో , జూన్, 18: పల్లె వెలుగు** ఏలూరు జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెద్దఎత్తున ప్రోత్సహించే దిశగా ఈఏడాది 15 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ పంట విస్తరించాలనే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి, జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహార్ తెలిపారు. బుధవారం పెదవేగిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు మరియు ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రోసెసర్లతో ఆయిల్ ఫామ్ పరిశోధనా, అభివృద్ధి కార్యకలాపాలను మంత్రి నాదెండ్ల మనోహార్ సమీక్షించారు. కొత్త అధిక దిగుబడినిచ్చే రకాలు, కోకో వంటి అంతర్ పంటల అవగాహన డెల్టా భూముల్లో ఆయిల్ ఫామ్ ప్రోత్సహించడం వరి, పొగాకు, తదితర పంటల నుండి పంట వైవిద్యీకరణ ఆయిల్ పామ్ లో యాంత్రీకరణను ప్రోత్సహించడం మొదలైన వాటిపై సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోనే పెదవేగిలోని ఆయిల్ పామ్ పరిశోధనా కేంద్రం ఉన్నతమైన స్థానంలో ఉందన్నారు. ఈ కేంద్రం ద్వారా అనేక మంది రైతులకు ఆయిల్ ఫామ్ ప్రోసెసర్లకు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. ఈ కేంద్రంలో దాదాపు 29 మంది శాస్త్రవేత్తలు ఉన్నారన్నారు. చక్కటి మౌలిక సదుపాయాలతో ఏలూరు జిల్లాలో ప్రత్యేకంగా పెదవేగి మండలంలో 250 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట పరిశోధన, టిష్యూకల్చర్ తదితర అంశాలు జరుగుతున్నాయన్నారు. ఇక్కడ రైతాంగానికి ఎక్కువ దిగుబడులు వచ్చే ప్రక్రియను, వివిధ పరిశోధనలను సంస్థ డైరెక్టర్ డా. కంచర్ల సురేష్ లోతుగా వివరించడం జరిగిందన్నారు. ప్రధానంగా ఉన్న 5 కంపెనీల ప్రతినిధులతో, శాస్త్రవేత్తలతో సుదీరంగా ఆయిల్ ఫామ్ పంటసాగుపై సమీక్షించడం జరిగిందన్నారు. రైతాంగం పంటసాగులో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించామన్నారు. అభివృద్ధిలో జిల్లాను 5వ స్థానం నుంచి 3 వ స్థానంకు తీసుకువెళ్లేందుకు కృషిచేస్తున్నామన్నారు. జిడిపి పెరిగేందుకు ఉధ్యానశాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట మరింత విస్తరించాలని, రైతులను ప్రోత్సహించే విషయంపై గౌ. ముఖ్యమంత్రి సమక్షంలో అనేక సందర్భాల్లో చర్చించడం జరిగిందన్నారు. ఈఏడాది 5 వేల హెక్టార్ల నుండి 15 వేల హెక్టార్లకు ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని టార్గెట్ గా నిర?యించామన్నారు. దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రబాకర్ ఆయిల్ ఫామ్ పంటసాగులో పంట సమస్యలను వివరించారని, డెల్టా ప్రాంతంలో కూడా ఆయిల్ ఫామ్ పంట సాగును ప్రోత్సహించేందుతు చర్యలు తీసుకోవాలని కోరారన్నారు. పంటసాగులో రైతులు ఎదుర్కొంటున సమస్యల పరిష్కారంలో, క్షేత్రస్థాయిలో వాస్తవ సమాచారం అందరితో పాలుపంచుకోవడంలో కొంత జాప్యం కనబడుతుందన్నారు. దీనిని పరిష్కరించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయిలో మోనాటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర?యించామన్నారు. రైతు సహాయకేంద్రంలో సిబ్బంది, క్షేత్రస్థాయిలో పర్యటించే హార్టికల్చర్ ఫీల్డ్ విస్తరా?ధికారులతో పాటు ప్రధానమైన 5 ప కంపెనీల ప్రతినిధులు పెదవేగి ఆయిల్ ఫామ్ పరిశోదన కేంద్రం సహకారంతో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని నిర?యించామన్నారు. ప్రతినెలా ఒక సమావేశం ఏర్పాటుచేసి సమస్యలు ఏమైనా ఉంటే వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పురుగుల నివారణకు ఎటువంటి ఎరువులు వినియోగించాలి, డ్రిప్ ఇరిగేషన్ తదితర అంశాలపై కూడా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం చాలా దారుణంగా ఆయిల్ ఫామ్ కు ఒక రూపాయి కూడా సబ్సిడీ ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని, అదే విధంగా ఆయిల్ ప్రొడ్యూసర్లను కూడా మోసం చేసి సుమారు రూ. 54 కోట్లు బకాయిలు పెట్టిందని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఎంతవరకు ప్రభుత్వం తరపున నిలబడగలమో పరిశీలిస్తామన్నారు. ఇటువంటి పొరపాటు ఇక జరుగకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఆధునిక వ్యవసాయ పరికరాలు, రైతులు కష్టపడి తెచ్చుకున్న మొక్కలకు సంబంధించి రైతులకు అందించాల్సిన సబ్సిడిలో ఎటువంటి జాప్యం లేకుండా నూరుశాతం కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని అద్బుతంగా చేసుకోగలిగితే డెల్టా ప్రాంతంలో కూడా ఆయిల్ ఫామ్ సాగును విస్తరించుకొవడంతోపాటు ఇతర జిల్లాల్లో కూడా రైతులను ప్రోత్సహించేందకు వీలు కలుగుతుందన్నారు. అదే విధంగా 2027వరకు ఉన్న జాతీయ ఆయిల్ మిషన్, ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆలోచనలు మేరకు ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫామ్ సాగులో దేశంలో సింహభాగంలో నిలుస్తుందన్నారు. కేంద్రం నుండి రావల్సిన సబ్సిడీలను ప్రోత్సహక విధానాన్ని అందిపుచ్చుకుని మన ప్రాంతంలో మెరుగైన ఆయిల్ ఫామ్ సాగును తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో పెదపాడు తదితర డెల్టా ప్రాంతంలో కూడా వరికి ప్రత్యమాయంగా ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించాలన్నారు. ఈ ప్రాంతాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు మంచి డిమాండ్ ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయిల్ పామ్ పంట సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే ప్రభాకర్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, పెదవేగి ఆయిల్ ఫామ్ పరిశోదనా కేంద్రం డైరెక్టర్ కంచర్లసురేష్, జిల్లా ఉధ్యానశాఖ అధికారి ఎస్. రామ్మోహన్ , పలువురు శాస్త్రవేత్తలు, ఆయిల్ ఫామ్ కంపెనీలు ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.



# యోగా సాధన ఆర్థిక పురోగతికీ మార్గం






- ప్రజల ఆరోగ్యం బాగుంటే పొదుపు పెరుగుతుంది
- బ్యాంకర్లు యోగ సాధనను విస్తృతంగా ప్రచారం చేయాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 18 పల్లె వెలుగు** యోగాసనాల సాధన ద్వారా సంపూర? ఆరోగ్యం సొంతమవుతుందని.. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యం బాగుంటే అది ఆర్థిక పురోగతికీ విలువైన మార్గమవుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ వివిధ బ్యాంకుల అధికారులు, సిబ్బంది, వాసవి ఇంటర్నేషనల్ క్లబ్స్ సభ్యులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం బాగుంటే వైద్య ఖర్చుల రూపంలో చేసే వ్యయం తగ్గటం వల్ల వారిలో డబ్బులు పొదుపు చేసే సంస్కృతి పెరుగుతుందని.. అది వ్యక్తి శ్రేయస్సుకు, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇదే వేదికపై కొన్ని రోజుల కిందట వైద్యులు కూడా యోగా సాధన చేశారని.. వారి ప్రసంగాల్లో సైతం యోగాసనాలు ఆచరించడం ద్వారా అదుతేమైన ఆరోగ్యం ప్రజలకు లభిస్తుందని తెలిపారన్నారు. యోగ సాధన విశిష్టతపై బ్యాంకర్లు తమ ఖాతాదారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. జీవితంలో ఏం సాధించాలన్నా ఆరోగ్యంగా ఉండటం ముఖ్యమని.. ప్రతిఒక్కరూ తమ రోజువారి జీవితంలో యోగ సాధనకు కొంత సమయం కేటాయించాలన్నారు. యూబీఐ రీజనల్ హెడ్ ఎంవీ తిలక్ మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగసమైనందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. కలెక్టర్‌గారి సూచన మేరకు బ్యాంకు శాఖలను సందర్శించే ప్రతి ఖాతాదారునికి యోగాసనాల విశిష్టతను తెలియజేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ పూర్వపు అధ్యక్షులు వేముల హజరత్తయ్య గుప్తా మాట్లాడుతూ భారతదేశ సాంస్కృతిక, వారసత్వ సంపద అయిన యోగా సాధనను ప్రపంచానికి చేరువచేయడంలో ప్రధాని విజయవంత మయ్యారని.. వికసిత్ భారత్, స్వరా?ంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా కలెక్టర్ నేత ృత్వంలో ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం చేస్తున్న కృషి ప ప్రశంసనీ యమన్నారు. కార్యక్రమంలో ఎస్ఎల్‌బీసీ సీఎం గౌతమ్ లక్ష్మీనారాయణ, ఎల్‌డీఎం కె.ప్రియాంక, ఎస్‌బీఐ ఆర్ఎం శ్రీనివాస్, ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ రాజేష్, ఏపీజీబీ ఆర్ఎం ప్రసాద్, కేడీసీసీ జీఎం రంగబాబు, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## నకిలీ కరెన్సీ కేసులో విదేశీయుడికి బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నో.. కీలక వ్యాఖ్యలు

నకిలీ కరెన్సీ నోట్లను ముద్రించి చలామణి చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు గండి కొట్టే ప్రయత్నం చేశాడన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న విదేశీయుడికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో అరెస్టయిన అతడికి బెయిల్ మంజూరు చేయడానికి సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఇటువంటి చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర విఘాతం కలిగిస్తాయని, ఇలాంటి వ్యక్తికి బెయిల్ ఇవ్వడం సరైంది కాదని స్పష్టం చేసింది. బల్గేరియా దేశానికి చెందిన రుస్లన్ పెట్రోవ్ మెతోదివ్ అనే వ్యక్తి భారత్‌లో నకిలీ కరెన్సీ నోట్లను ముద్రిస్తున్నాడన్న సమాచారంతో ఢిల్లీ పోలీసులు 2023లో అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో నిందితుడి నుంచి పెద్ద మొత్తంలో రూ. 500 నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ. 8 లక్షలు ఉంటుందని అంచనా. దీంతో పాటు, నకిలీ నోట్ల తయారీకి ఉపయోగించే యంత్రాలు, ఇతర పరికరాలను కూడా పోలీసులు సీజ్ చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com